ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -120 | పేజీలు - 08 | వెల - 03/- | సోమవారం 11 ఆగస్టు 2025

# టాప్ స్పీడ్ లో భారత్

## మూడో అతి పెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదగబోతోంది : మోడీ

- బెంగళూరులో సిద్ధరామయ్య, డీకే శివకుమార్ లతో కలిసి ప్రధానిమెట్రో రైడ్
- మెట్రోలో ప్రధానికి ఇరువైపులా కూర్చుని ముచ్చటించిన కాంగ్రెస్ నేతలు
- టెక్ హబ్ ఎలక్ట్రానిక్స్ సిటీని కలుపుతూ ఎల్లో లైన్ మెట్రో ప్రారంభం
- మూడు వందే భారత్ రైళ్లకు పచ్చజెండా



బెంగళూరు **ఆగస్టు 11రిపబ్లిక్ న్యూస్**
భారత ఆర్థిక వ్యవస్థ శరవేగంగా పురోగమిస్తోందని ప్రధాని మోడీ స్పష్టంచేశారు. బెంగళూరులో మెట్రో రైలు ఫేజ్ 3 పనులకు ఆ దివారం శంకుస్థాపన తరువాత జరిగిన సభలో ప్రధాని మాట్లాడారు. అమెరికా అధ్యక్షులు డొ నాల్డ్ ట్రంప్ ఇటీవలి వ్యాఖ్యలకు పరోక్షంగా షా క్ ఇచ్చారు. బెంగళూరుకు వచ్చిన ప్రధాని బెం గళూరును, ఇక్కడి యువత ఐటి ఘనతను కొనియాడారు దేశం మూడో అతి పెద్ద ఆర్థిక శక్తిగా దూసుకువెళ్లుతోంది. ఇది అనన్య సాధ్య వేగవం త ప్రయాణం అన్నారు.మిగతాది 2లో...



# ప్రజల మద్దతు కోసం 'ఓట్ చోరీ' వెబ్ సైట్

## ఆవిష్కరించిన రాహుల్ గాంధీ

- ఈసీఐకి వ్యతిరేకంగా 'ఓట్ చోరీ' పేరుతో రాహుల్ గాంధీ ప్రచారం
- డిజిటల్ ఓటర్ల జాబితా విడుదల చేయాలని డిమాండ్
- ప్రజల మద్దతు కోసం ప్రత్యేక వెబ్‌సైట్, మిస్డ్ కాల్ నంబర్ విడుదల
- సోమవారం ఈసీఐ కార్యాలయానికి ఇండియా కూటమి ఎంపీల నిరసన ర్యాలీ
- రాహుల్ ఆరోపణలు నిరాధారమైనవని కొట్టిపారేసిన ఎన్నికల సంఘం
- ఇండియా కూటమి ఎంపీలకు కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే విందు

**ఆగస్టు 11రిపబ్లిక్ న్యూస్**
లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) లక్ష్యంగా తన విమర్శల దాడిని మరింత తీవ్రతరం చేశారు. డిజిటల్ ఓటర్ల జాబితాను విడుదల చేయాలన్న తన డిమాండ్‌కు ప్రజల మద్దతు కూడగట్టేందుకు 'ఓట్ చోరీ' పేరుతో నేడు ఒక వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. దేశంలో ఓట్ల దొంగతనం జరుగుతోందని, దానిని అడ్డుకోవడానికి ప్రతి ఒక్కరూ మద్దతివ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రచారానికి సంబంధించి రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా ఒక వీడియోను పంచుకున్నారుమిగతాది 2లో....




# 15 నుంచి ఫాస్టాగ్ వార్షిక పాస్




హైదరాబాద్ **ఆగస్టు 11రిపబ్లిక్ న్యూస్**:
భా రత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఎఐ) వాహనదారులకు ఒక శుభవార్త అందించింది. టోల్ ప్లాజాల వద్ద చెల్లింపులను మ రింత సులభతరం చేసేందుకు 'ఫాస్టాగ్ వార్షిక పాస్'ను ప్రవేశపెట్టనుంది. ఈ కొత్త పథకం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి రానుంది. తరచుగా జాతీయ రహదారులపై ప్ర యాణించే వారికి పదేపదే రీఛార్జ్ చే సుకునే శ్రమను తగ్గించడమే ఈ ప థకం ముఖ్య ఉద్దేశం. ఈ వార్షిక పా స్ ధరను రూ. 3,000గా నిర్ణయించారు. ఈ మొత్తాన్ని చెల్లించిన ప్రైవే ట్ వాహన యజమానులు ఏడాది పాటు లేదా 200 ట్రిప్పుల వరకు టో ల్ చెల్లించాల్సిన అవసరం ఉండదు.మిగతాది 2లో...

# హంద్రీ-నీవాలో కృష్ణమ్మ పరవళ్లు చూసి నా మనసు పులకరిస్తోంది

## హంద్రీ-నీవా ప్రాజెక్టులో నీటి ప్రవాహంపై సీఎం చంద్రబాబు హర్షం
## రాయలసీమలోని 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యమన్న సీఎం

మంగళగిరి**ఆగస్టు 11రిపబ్లిక్ న్యూస్**
రాయలసీమకు జీవనాడి అయిన హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రాజెక్టులో కృష్ణా జలాల ప్రవాహంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియాలో స్పందించారు. ప్రాజెక్టులో కృష్ణమ్మ పరవళ్లు చూసి తన మనసు పులకరించిపోయిందని తెలిపారు. ఈ సీజన్‌లో ప్రాజెక్టు కింద ఉన్న చివరి భూములకు సైతం నీరందించాలనే తమ కల సాకారమవుతోందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. హంద్రీ-నీవా ప్రాజెక్టు ద్వారా రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాల్లోని సుమారు 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు తెలిపారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా, ప్రభుత్వం రికార్డు సమయంలో కాల్వల విస్తరణ పనులను చేపట్టిందని ఆయన తెలిపారు. ఈ పనుల వల్లే ప్రస్తుతం హంద్రీ-నీవా కాల్వల్లో నీటి ప్రవాహం అత్యధిక సామర్థ్యంతో కొనసాగుతోందని పేర్కొన్నారు. ప్రతి ప్రాజెక్టును, ప్రతి చెరువును నింపి, చివరి ఆయకట్టు భూములను కూడా తడపాలన్నదే తమ ఆశయమని



ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం కాల్వల్లోని నీటి ప్రవాహాలు రైతుల ఆశలు, ఆకాంక్షలను నెరవేరుస్తున్నాయని తెలిపారు. రైతుల ముఖాల్లో కనిపిస్తున్న సంతోషం, తమ ప్రభుత్వ సంకల్పానికి మరింత బలాన్ని చేకూరుస్తోందని చంద్రబాబు తన పోస్టులో పేర్కొన్నారు.

# వీటిని ఎన్నికలు అనడానికే సిగ్గుగా ఉంది



- : జడ్పీటీసీ ఉప ఎన్నికలపై జగన్ స్పందన
- పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికలు
- సీఎం చంద్రబాబుపై జగన్ తీవ్ర ఆరోపణలు
- అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఎన్నికలను హైజాక్ చేస్తున్నారని విమర్శ
- వైసీపీ నేతలపై టీడీపీ గ్యాంగులు దాడులు, హత్యాయత్నాలకు పాల్పడుతున్నాయని ధ్వజం
- బాధితులపైనే పోలీసులు ఎస్సీ, ఎస్టీ కేసులు బనాయిస్తున్నారని ఆవేదన

2లో.



# వానలే,, వానలు

హైదరాబాద్: **ఆగస్టు 11రిపబ్లిక్ న్యూస్**
రాష్ట్రంలోని పలు జిల్లాలో 17వ తేదీ వరకు భారీ వ ర్షాలు కురుస్తాయని భారత వాతవరణ కేంద్రం వెల్లడించింది. 13వ తేదీ వరకు పశ్చి మ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని, దీంతో భారీ నుం చి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పలు జి ల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసిం ది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉదయం, మ ధ్యాహ్నం మిగతాది 2లో...



2లో.

# నీటి ముంపు ప్రాంతాల్లో సీఎం

- హైదరాబాద్‌లో భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయం
- ముంపు ప్రాంతాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఆకస్మిక పర్యటన
- అమీర్‌పేట్ గంగుబాయి బస్తీ, బుద్ధ నగర్‌లో క్షేత్రస్థాయి పరిశీలన
- స్థానికులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్న ముఖ్యమంత్రి
- సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు

# జనసేన కార్యాలయంలో తెలంగాణ మంత్రులు

- వివాహ కార్యక్రమం కోసం మంగళగిరి వచ్చిన తెలంగాణ మంత్రులు
- జనసేన పార్టీ కార్యాలయం హెలిప్యాడ్‌లో దిగిన హెలికాప్టర్
- ఉప ముఖ్యమంత్రి భట్టి బృందానికి పవన్ కల్యాణ్ తరపున స్వాగతం
- స్వాగతం పలికిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ హరిప్రసాద్
- తిరుగు ప్రయాణంలో మంత్రులకు కొండపల్లి బొమ్మలు బహూకరించిన జనసేన నేతలు
- భట్టి, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, పొంగులేటి తదితరుల హాజరు



2లో.

# ప్రజల మద్దతు కోసం 'ఓట్ చోరీ' వెబ్ సైట్

(మొదటి పేజి తరువాయి)
"వోట్ చోరీని బహిర్గతం చేయడం చాలా కీలకం" అని ఆయన పేర్కొన్నారు. "దేశంలో జరుగుతున్న ఓట్ల దొంగతనాన్ని ఆపేందుకు ప్రారంభించిన ఈ ప్రచారానికి మనస్ఫూర్తిగా మద్దతివ్వండి. ఇది ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేస్తున్న పోరాటం" అని ఆయన అన్నారు. స్వేచ్ఛాయుతమైన, నిష్పక్షపాతమైన ఎన్నికలకు స్వచ్ఛమైన ఓటర్ల జాబితా అత్యంత ఆవశ్యకమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలు, పార్టీలు ఓటర్ల జాబితాను తనిఖీ చేసేందుకు వీలుగా ఈసీఐ పారదర్శకంగా వ్యవహరించి డిజిటల్ ఓటర్ల జాబితాను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రచారానికి మద్దతుగా %జశీవ-ఎష్టశీతీఱ.ఱఅ% వెబ్‌సైట్‌ను సందర్శించాలని లేదా 9650003420 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని ఆయన కోరారు.గత 10 ఏళ్ల ఎలక్ట్రానిక్ ఓటర్ల జాబితాను, వాటికి సంబంధించిన వీడియో రికార్డింగ్‌లను అందించాలని ఆగస్టు 8న బెంగళూరులో జరిగిన ఒక కార్యక్రమంలో రాహుల్ గాంధీ ఈసీఐని డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. అలా చేయడంలో విఫలమైతే, ఎన్నికల మోసాన్ని ఈసీఐ కప్పిపుచ్చినట్లే అవుతుందని, అది నేరంతో సమానమని ఆయన హెచ్చరించారు.అయితే, రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను ఎన్నికల సంఘం "ఆధారరహితమైనవి"గా కొట్టిపారేసింది. ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించడానికి కట్టుబడి ఉన్నామని ఈసీఐ స్పష్టం చేసింది.ఈ నేపథ్యంలో, రేపు సోమవారం నాడు పార్లమెంట్ కాంప్లెక్స్ నుంచి ఢిల్లీలోని ఎన్నికల సంఘం కార్యాలయం వరకు ఇండియా కూటమి ఎంపీలతో కలిసి నిరసన ర్యాలీ నిర్వహించడానికి రాహుల్ గాంధీ సిద్ధమవుతున్నారు. ఈసీఐ అధికారులతో సమావేశం కోసం కూటమి నేతలు ఇప్పటికే సమయం కోరినట్లు సమాచారం. అదే రోజు రాత్రి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఇండియా కూటమి ఎంపీలకు విందు ఇవ్వనున్నారు. బీహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ, ఎన్నికల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ఐక్యంగా పోరాడేందుకు విపక్షాలు తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నాయి.

# వీటిని ఎన్నికలు అనడానికే సిగ్గుగా ఉంది

**: జడ్పీటీసీ ఉప ఎన్నికలపై జగన్ స్పందన**

మంగళగిరి**ఆగస్టు 11రిపబ్లిక్ న్యూస్**
ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాస్వామ్య విరుద్ధంగా, అరాచకంగా వ్యవహరిస్తున్నారని, కుట్రలు, దాడులు, అబద్ధాలతో అధికారాన్ని చేజిక్కించుకోవాలని చూస్తున్నారని వైసీపీ అధినేత జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల నేపథ్యంలో అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ, ఎన్నికలను హైజాక్ చేసేందుకు చంద్రబాబు కుట్ర పన్నుతున్నారని ధ్వజమెత్తారు. టీడీపీ గూండాలు, కొందరు అధికారులు, పోలీసులు కలిసి ఈ కుట్రను అమలు చేస్తున్నారని విమర్శించారు.
చంద్రబాబు కుట్రపూరిత ప్రణాళికలను అమలు చేస్తున్నారని మండపడ్డారు. "ఉపఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచే పోలీసులు దౌర్జన్యాలు మొదలుపెట్టారు. గతంలో ఎలాంటి కేసులు లేని వారిపై కూడా బైండోవర్ కేసులు పెట్టి వైసీపీ శ్రేణులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు" అని ఆరోపించారు.
ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న తమ పార్టీ నేతలే లక్ష్యంగా టీడీపీ గ్యాంగులు దాడులకు తెగబడుతున్నాయని జగన్ ఆరోపించారు. ఆగస్టు 6న ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, నేత వేల్పుల రామలింగారెడ్డిపై హత్యాయత్నం జరిగిందని, వారి కారును ధ్వంసం చేసి నిప్పంటించే ప్రయత్నం కూడా చేశారని తెలిపారు. ఈ దాడుల సమయంలో పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని విమర్శించారు. వైసీపీ తరపున పనిచేస్తే ఇలాంటి దాడులే ఎదురవుతాయని భయపెట్టడానికే ఈ దారుణాలకు పాల్పడ్డారని అన్నారు.దాడి చేసిన వారిని అరెస్టు చేయకుండా, బాధితులైన వేల్పుల రాముతో పాటు మరో 50 మందిపై ఆగస్టు 6న మధ్యాహ్నం 3:30 గంటలకు తప్పుడు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారని జగన్ ఆరోపించారు. "ఆగస్టు 8న మా పార్టీ నేతను బెదిరించి, ప్రలోభపెట్టి ఫిర్యాదు తీసుకుని రాఘవరెడ్డి, గంగాధర్ రెడ్డి, వైఎస్ భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి వంటి వారికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. అదే రోజున పులివెందులలో వైసీపీకి ఓట్లు వేసే సుమారు 4,000 మంది ఓటర్లను ఇబ్బంది పెట్టేందుకు, పోలింగ్ బూత్‌లను గ్రామాలకు 2 నుంచి 4 కిలోమీటర్ల దూరానికి మార్చారు. బూత్ కబ్జా, రిగ్గింగ్‌కు ఆస్కారం కల్పించారు" అని ఆయన విమర్శించారు.పోలింగ్ రోజున మీడియా కవరేజీని నియంత్రించి, తమ దాడులు, దౌర్జన్యాలు బయటకు రాకుండా చూడాలని టీడీపీ ప్లాన్ చేస్తోందని జగన్ అన్నారు. "నిజం చెప్పాలంటే వీటిని ఎన్నికలు అనడానికే సిగ్గుగా ఉంది. అయినా నాకు దేవుడిపై, ప్రజలపై నమ్మకం ఉంది. అంతిమంగా ధర్మమే గెలుస్తుంది" అని జగన్ విశ్వాసం వ్యక్తం చేశారు.

# టాప్ స్పీడ్ లో భారత్

(మొదటి పేజి తరువాయి)
దీనిని సాధించేందుకు తాము ఎంచుకున్నది ఆర్‌పిటి సూత్రం అని రి ఫార్మ్, పర్‌ఫాం, ట్రాన్స్‌ఫాం ఈ సంస్కరణల సా కార పరివర్తన స్ఫూర్తితోనే మనం ఇప్పుడు మూ డో నెంబరుకు చేరుకుంటున్నాయని తెలిపారు. భారత్ ఆర్థికంగా ఏ స్థానంలోకి చేరుకుందనేది తెలుసుకుంటే మంచిదని వ్యాఖ్యానించారు.గత 11 సంవత్సరాల క్రితం దేశం ఆర్థికంగా 10 వ స్థానంలో ఉంది. ఇప్పుడు ఐదు అగ్రదేశాల సరసన నిలిచింది. ఇటీవలే ఓ దేశాన్ని దాటేసి ఇప్పుడు మూడో అతి పెద్ద ఆర్థిక శక్తిగా మారుతున్నామని, ఇది స్తబ్ధతకు అచేతనకు అతీతంగా ఉత్తేజిత వేగవంత భరిత ప్రయాణం అని ప్రధాని చెప్పారు. ఈ నేపథ్యంలో ఆయన మన దేశ స్వదేశీ సత్తాను తెలియచేశారు. ఇటీవలి మన భారత సైనిక చర్య ఆపరేషన్ సిందూర్ మన అంతర్గత భారతీయత స్వయం శక్తిని ప్రపంచానికి చాటిందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. భారతీయ సాంకేతికత , భారత్ తయారీ ప్రక్రియలు ఈ ఆపరేషన్ విజయవంతానికి దారితీశాయి. శత్రుదేశం పాకిస్థాన్ గంటల వ్యవధిలోనే మనతో కాళ్లబేరానికి వచ్చేలా చేశామని తెలిపారు. బెంగళూరులో మెట్రో రైలు ఫేజ్ 3 పనులకు ప్రధాని మోడీ ఆదివారం శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటు అయిన సభలో ప్రధాని మాట్లాడారు. సిందూర్ దశలో మన సైనిక శక్తి భారతీయ స్వశక్తిని చాటుకుంది.
అప్పుడు ప్రపంచానికి భారతదేశపు సరికొత్త రూపం తెలిసివచ్చింది. పౌర ప్రాంతాలకు నష్టం వాటిల్లకుండా పాక్‌లోని మారుమూల ప్రాంతాలకు చొచ్చుకుని వెళ్లి నిమిషాల వ్యవధిలోనే అక్కడి ఉగ్ర స్థావరాలను దెబ్బతీసి రాగల్గడం వెనుక మన దేశ టెక్ , ఉత్పత్తి సామర్థం దాగి ఉందని కితాబు ఇచ్చారు. ఉగ్ర శత్రువును పసిగట్టడం, నిర్ధిష్టరీతిలో దాడికి దిగడం , క్షణాల వ్యవధిలో టార్గెట్లను ఎంచుకుని దాడులు విజయవంతం చేసుకుని తిరిగి రావడం మన భారతీయ సాంకేతికత విజయం. మన మేకిన్ ఇండియా ప్రత్యేకత అంతా గుర్తించే విధంగా ఆపరేషన్ సిందూర్ సాగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో బెంగళూరులో యువత ఐటి ప్రతిభ కీలకం అయింది. బెంగళూరు, ఇక్కడి యువ సాంకేతికత ఆపరేషన్ సిందూర్ సక్సెస్ వెనుక తమ కీలక పాత్రతో ఉందన్నారు. ప్రపంచంలోనే బెంగళూరు అత్యంత పెద్ద నగరాల వరుసలో ఉంది. భారతదేశం కేవలం ప్రపంచస్థాయిలో ఇతరుల పోటీని ఎదుర్కోవడమే కాదు, నాయకత్వం వహించే స్థితికి చేరుకోవల్సి ఉందని ప్రధాని చెప్పారు. మన నగరాలు, స్మార్ట్, ఫాస్ట్, సమర్థవంతం అయితేనే మన దేశం మరింతగా ముందుకు వెళ్లుతుందని ఆయన మెట్రో రైలు మూడో దశ నిర్మాణ ఆరంభ నేపథ్యంలో తెలిపారు.బెంగళూరులో ట్రాఫిక్ రద్దీ నివారణకు తలపెట్టిన మెట్రో ఎల్లో లైన్ మార్గాన్ని ప్రధాని మోడీ ఆదివారం పచ్చజెండాలో ఆరంభించారు. రద్దీగా ఉండే ప్రాంతాలలో ప్రజల సమస్య పరిష్కారానికి ఈ మార్గం ఉపయోగపడుతుంది. ఈ మార్గం కోసం బెంగళూరు జనం చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ ఇక్కడి ఆర్‌వి రోడ్ నుంచి ఎలక్ట్రానిక్ సిటి మెట్రో స్టేషన్ వరకూ రైలులో ప్రయాణించారు. తన వద్దకు వచ్చిన ప్రయాణికులతో మాట్లాడారు. విద్యార్థులు, ఐటి ఉద్యోగుల సాధకబాధకాలు తెలుసుకున్నారు. దాదాపు రూ 8వేల కోట్లతో నిర్మించిన ఈ ఎల్లోలైన్‌లో భాగంగా 16 స్టేషన్లు ఉన్నాయి. ఈ మార్గంతో ఇక బెంగళూరులో మెట్రో రైలు మార్గం 96 కిలోమీటర్లపైగా విస్తరించుకుంది. బెంగళూరు పర్యటనలో భాగంగా ఇక్కడ మూడు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రారంభించారు. బెంగళూరు బెల్గావ్ వందే భారత్, శ్రీ మాత వైష్ణవీ దేవి కత్రా అమృత్‌సర్ వందేభారత్, అజ్ని (నాగ్‌పూర్) పుణే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఇప్పుడు పట్టాలపైకి చేరాయి. ప్రధాని పచ్చజెండాతో రాకపోకలు ఆరంభం అయ్యాయి. కార్యక్రమంలో కర్నాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జనసేన కార్యాలయంలో తెలంగాణ మంత్రులు

**వివాహ కార్యక్రమం కోసం మంగళగిరి వచ్చిన తెలంగాణ మంత్రులు**

**భట్టి, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, పొంగులేటి తదితరుల హాజరు**

మంగళగిరి**ఆగస్టు 11రిపబ్లిక్ న్యూస్**



ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య స్నేహపూర్వక వాతావరణానికి అద్దం పట్టే ఆసక్తికర పరిణామం ఆదివారం మంగళగిరిలో చోటుచేసుకుంది. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు ఓ వివాహ వేడుకకు హాజరయ్యేందుకు ప్రత్యేక హెలికాప్టర్‌లో మంగళగిరి వచ్చారు. వారు ప్రయాణిస్తున్న హెలికాప్టర్ నేరుగా జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో ల్యాండ్ అయింది.ఆదివారం ఉదయం జరిగిన ఈ పర్యటనలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి ఉన్నారు. ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తరఫున శాసనమండలిలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పి. హరిప్రసాద్, ఇతర జనసేన నాయకులు తెలంగాణ మంత్రులకు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం వారంతా మంగళగిరిలో ఏర్పాటు చేసిన ప్రైవేటు కార్యక్రమానికి హాజరయ్యారు.కార్యక్రమం ముగిసిన తర్వాత తెలంగాణ మంత్రులు తిరుగు ప్రయాణమయ్యేందుకు తిరిగి జనసేన కార్యాలయ ప్రాంగణానికి చేరుకున్నారు. తిరుగు ప్రయాణంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా వారితో కలిశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా పంపిన, తెలుగు సంస్కృతికి ప్రతీకలైన కొండపల్లి బొమ్మల జ్ఞాపికలను తెలంగాణ మంత్రులకు బహూకరించి జనసేన నాయకులు వీడ్కోలు పలికారు.

# వానలే.. వానలు

(మొదటి పేజి తరువాయి)
ఎండతో కూడిన వాతావరణం ఉండగా, సాయంత్రం, రాత్రి సమయాల్లో భారీ వర్షాలు కురుస్తాయని, గంటకు 30 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని హెచ్చరించింది. శనివారం రాత్రి అత్యధికంగా హైదరాబాద్‌లో అంబర్‌పేటలో 11 సెంటిమీటర్లు, హిమాయత్‌నగర్‌లో 10 సెంటిమీటర్ల వర్షపాతంకురిసిందని వాతావరణ కేంద్రం ప్రకటించింది. కాగా, సోమవారం రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్క భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. దీంతో పాటు 14, 15 తేదీలలో పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలతో పాటు 15 జిల్లాలకు ఆరెంజ్, 16, 17వ తేదీల్లో అన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా అత్యధికంగా ఆదివారం రాత్రి 8.30 గంటల వరకు హైదరాబాద్‌లోని అంబర్ పేటలో 105.2 మిల్లీమీటర్లు, హిమాయత్‌నగర్‌లో 98 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసినట్లు అధికారులు వెల్లడించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. హైదరాబాద్‌లో అత్యవసరమైతేనే బయటకు రావాలని జిహెచ్ఎంసి అధికారులు పేర్కొన్నారు.

# 15 నుంచి ఫాస్టాగ్ వార్షిక పాస్

(మొదటి పేజి తరువాయి)
కార్లు, జీపులు, వ్యాన్‌ల వంటి వాణి జ్యే తర వాహనాలకు మాత్రమే ఈ సౌకర్యం వర్తిస్తుంది. ఈ పాస్‌ను కొ నుగోలు చేయాలంటే వాహనానికి ఇ ప్పటికే ఫాస్టాగ్ యాక్టివ్‌గా ఉండాలి.'రాజ్‌మార్గ్ యాత్ర' యాప్ లేదా ఎన్‌హెచ్ఎఐ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే, ఈ పాస్ కేవలం ఎన్‌హెచ్ ఎఐ, కేంద్ర రవాణా మంత్రిత్వ శాఖ పరిధిలోని జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలపై మాత్రమే చెల్లుబాటు అవుతుందని అధికారులు స్పష్ట పర్చారు. ముంబై-పుణె ఎక్స్‌ప్రెస్‌వే, సమృద్ధి మహామార్గ్, అటల్ సేతు వంటి రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని రహదారులపై ఈ పాస్ పనిచేయదు. అటువంటి మార్గాలలో ప్రయాణించేటప్పుడు ఫాస్టాగ్ వ్యాలెట్ నుంచి యథావిధిగా టోల్ రుసుము కట్ అవుతుంది. ఒక వాహనంపై తీసుకున్న పాస్‌ను మరో వాహనానికి బదిలీ చేయడానికి వీలుండదు. అలాగే, 200 ట్రిప్పులు లేదా ఏడాది గడువు ముగిసిన తర్వాత పాస్ గడువు ముగు స్తుంది. వినియోగదారులు కావాలనుకుంటే మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ పాస్‌కు ఆటో -రెన్యూవల్ సౌకర్యం ఉండదు.

# జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సేవలు అమోఘం

**: జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 11రిపబ్లిక్ న్యూస్**




సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రమైన పట్టణంలో నెలకొల్పిన ఆసుపత్రి సేవలు అమోఘమని, అపూర్వమని ఎమ్మెల్యే మాణిక్ రావు ప్రశంసించారు. ఆదివారం మధ్యాహ్నం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో ఈ ఆసుపత్రి ఏర్పాటు చేయబడింది. ఎమ్మెల్యే మాణిక్ రావు ఆసుపత్రిని సందర్శించి, అందుబాటులో ఉన్న సౌకర్యాలను, వైద్యుల సేవలను అభినందించారు

# మాజీ ఎంపీపీ ని పరమర్శించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 11రిపబ్లిక్ న్యూస్**నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పదరిధిలోని తుర్కా వాడగాం గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ నాగన్న అనారోగ్యం తో ఆసుపత్రి లో చికిత్సపొంది వారి స్వాగృహానికి విచ్చేసిన సందర్బంగా వారి నివాసనికి వెల్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ధైర్యం చేప్పిన నారాయణాఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి,వారితో పాటు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, శంకర్ ముదిరాజ్, మాణిక్ రెడ్డి, హన్మ%శీ%తు, పారశురాం మాజీ సర్పంచ్,రవీందర్ తదితరులు ఉన్నారు.

# రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడిగా దాసరి ఆదినారాయణ ఏకగ్రీవంగా ఎన్నిక



**అనంతపురం కార్పోరేషన్, ఆగస్టు 10,(రిపబ్లిక్ న్యూస్):**
పట్టణంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు సమావేశం నిర్వహించారు. ఆర్ ఇ ఎఫ్ ఏ పి 43/2020 రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాయలసీమ జోన్ అధ్యక్షుడిగా దాసరి ఆదినారాయణని రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ హెచ్ రామచంద్ర ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.
ఈ సందర్భంగా దాసరి ఆదినారాయణ మాట్లాడుతూ .. పూలే, అంబేద్కర్ ఆశయాల కోసం పనిచేస్తూ రిజర్వేషన్ ఉద్యోగుల సమస్యలు పట్ల అంకితభావంతో, నిజాయితీగా, ధైర్యంగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలియజేశాడు. దాసరి నారాయణ నగరపాలక సంస్థలోని వెల్ఫేర్ సెక్రెటరీగా విధులు నిర్వర్తిస్తున్నాడన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రామచంద్ర , రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ ఎండి నాగభూషణం , రిజర్వేషన్ సాధికార పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జీవీ ఉజ్వల్ ,అనంతపురం జిల్లా అధ్యక్షుడు ముత్యాల రాజు ,జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ పాల్గొన్నారు.

# నీటి ముంపు ప్రాంతాల్లో సీఎం

- హైదరాబాద్‌లో భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయం
- ముంపు ప్రాంతాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఆకస్మిక పర్యటన

హైదరాబాద్: **ఆగస్టు 11రిపబ్లిక్ న్యూస్**



భాగ్యనగరంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. దీనికి తోడు వాతావరణ శాఖ మరోసారి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించడంతో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా రంగంలోకి దిగి, హైదరాబాద్‌లోని నీటి ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి అమీర్‌పేట్‌లోని గంగుబాయి బస్తీ, బుద్ధ నగర్‌తో పాటు పలు లోతట్టు ప్రాంతాలను సందర్శించారు. భారీ వర్షాల వల్ల రోడ్లపైకి చేరిన మురుగునీటిని, డ్రైనేజీ వ్యవస్థను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వరద నీటితో తాము పడుతున్న కష్టాలను స్థానికులు ముఖ్యమంత్రికి వివరించారు. వారి సమస్యలను సావధానంగా విన్న రేవంత్ రెడ్డి, వీలైనంత త్వరగా శాశ్వత పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు.పర్యటన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని హైదరాబాద్ కమిషనర్‌ను, సిబ్బందిని ఆదేశించారు. నీరు నిలిచిపోయిన ప్రాంతాల్లో వెంటనే తొలగించేందుకు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అదే సమయంలో, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని, ముఖ్యంగా విద్యుత్ స్తంభాలు, తెరిచి ఉన్న మ్యాన్‌హోల్స్‌కు దూరంగా ఉండాలని హెచ్చరించారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888
సోమవారం 11 ఆగస్టు 2025

# చోరీలకు పాల్పడిన నిందితుడు అరెస్టు.

### 16 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం.

### కర్నూల్ డిఎస్పి కార్యాలయంలో వివరాలు వెల్లడించిన. కర్నూల్ డిఎస్పీ బాబు ప్రసాద్.




**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 10)**
కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ఆదేశాల మేరకు, కర్నూలు డిఎస్పి బాబు ప్రసాద్ పర్యవేక్షణలో కర్నూల్ నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ విక్రమ్ సింహ ఆధ్వర్యంలో, ఎస్ ఐ మోహన్ కిషోర్, ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ఎస్ ఏ ఖాద్రి, ఎస్ షాకీర్, కానిస్టేబుల్ లు ఎల్లా శివుడు, సుబ్బరాయుడు, లక్ష్మణ్ నాయక్ లు ప్రత్యేక బృందంగా ఏర్పడి, కర్నూలు నాల్గవ పట్టణం పరిది లో ఆర్టిసి బస్ స్టాండ్ నందు జరిగిన బ్యాగ్ లిఫ్టింగ్ ల పై వచ్చిన ఫిర్యాదుల పై నమోదైన కేసులు, దర్యాప్తు ను కొనసాగించగా నేరములకు పాల్పడిన నిందితుడు గా ఉన్న గున్న అంజి, వయసు సుమారు 20 సం లు, రాముల వారి వీధి, సిద్దాపురం గ్రామము, ఆత్మకూరు మండలం, నంద్యాల జిల్లా వాసి గా గుర్తించి అతన్ని పట్టుకొనడానికి ఆత్మకూరు, సిద్దాపురం, నంద్యాల, తదితర ప్రాంతాల్లో మాటు వేసారు.కర్నూల్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్త బస్టాండ్ ఏరియా నందు బ్యాగ్ లిఫ్టింగ్ నేరానికి, పాల్పడినటువంటి ముద్దాయి అయిన గున్న అంజి ని ఈరోజు నంద్యాల టౌన్ నూనె పల్లి నందు అరెస్ట్ చేసారు.అతని వద్ద నుండి పై కేసులకు సంబంధించి సుమారు 16 తులాల బంగారు ఆభరణాలు ను స్వాధీనపరచుకొని అరెస్ట్ చేయడమైనదని సంబంధిత యజమానులకు బంగారు ఆభరణాలు కోర్ట్ ద్వారా అప్పగించడం జరుగుతుందని కర్నూల్ డిఎస్పీ బాబు ప్రసాద్ కర్నూల్ డీఎస్పీ కార్యాలయ%శీ%లో వివరాలు తెలిపారు.

# ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చుకోవా వారి దౌర్జన్యాలకు వారి నామాలను చూడలేక తీర్థం పుచ్చుకున్నారు: వైకాపా నాయకులు



**పుంగనూరు ప్రతినిధి 10 ఆగస్టు (రిపబ్లిక్ న్యూస్)**
చౌడేపల్లి మండలంలో ని ఆమినిగుంట గ్రామపంచాయితీ సింగిరిగుంట గ్రామమునకు చెందిన యం.ప్రకాష్ నాయుడు, పి.చెన్న కృష్ణ, డి.సుజాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతామని గత రెండు మూడు రోజులుగా మాతో సంప్రదింపులు జరిపినారు.ఆదివారం తంబళ్లపల్లె శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి తంబళ్లపల్లె పర్యటనకు వెళ్తున్న సమయంలో మా కోరిక మేరకు వారికి సింగిరిగుంట గ్రామంలో మా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.అదే సమయంలో పరికిదొన పంచాయతీకి చెందిన నాగరాజు నాయుడు, సింగిరిగుంటకు చెందిన నరేష్ నాయుడు, రాజశేఖర్ నాయుడులను మా కార్యక్రమానికి తీసుకువచ్చి మేము వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతామని మాకు కండువా వేసి ఆహ్వానించవలసినదిగా కోరినారు. మీరు ఎందుకు మా పార్టీ లో చేరుతున్నారని అడుగగా వారు ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా వారి దౌర్జన్యాలను, వారి డ్రామాలు చూడలేక వచ్చామని సమాధానం ఇచ్చారు.ఐతే ఈ ముగ్గురిని తెలుగుదేశం పార్టీ నాయకులు మా దగ్గరకు పంపించి డ్రామాలు ఆడించి కొద్ది గంటల సమయంలో తిరిగి పార్టీలోకి వచ్చినట్లు ప్రకటించుకున్నారు.మేము ఎవరిని మభ్య పెట్టవలసిన అవసరం లేదు వాళ్లేమి చిన్నపిల్లలు కాదు ఎవరిని బలవంత పెట్టి పార్టీలో చేసుకోవాల్సిన అవసరం అంతకన్నా లేదు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అని వైకాపా మండలాధ్యక్షులు నాగభూణ రెడ్డి తెలియజేశారు..వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతు రోజురోజుకు పెరుగుతుండడం గమనించి తెలుగుదేశం పార్టీ నాయకులు జీర్ణించుకోలేక మేము మోసం చేసినాము, మభ్యపెట్టినామని ఆవాకులు చేవాకులు పేలుస్తున్నారు. అలాంటి అవసరం మా పార్టీకి లేదని ఆయన తెలియజేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# శని,ఆదివారాల్లో రాజనాల బండ తిరుణాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తాం: టిటిడి



**పుంగనూరు ప్రతినిధి 10 ఆగస్టు (రిపబ్లిక్ న్యూస్)**
పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి మండలంలోని వెంగళపల్లి పంచాయితీ రాజనాల మండలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి మరియు వీరాంజనేయ స్వామి తిరుణాల్లో వైభవంగా నిర్వహిస్తామని సూపరిడెంట్ నరేంద్ర ప్రసాద్ అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో జరుగుతున్న మొదటి కార్యక్రమంలో కాబట్టి భక్తిశ్రద్ధలతో శనివారం లక్ష్మీనరసింహస్వామి వారి కొండపైన ఉదయం 6 గంటల నుండి అభిషేకములు జరుపబడును. సాయంత్రం ఏడు గంటలకు కొండపైన అఖండ జ్యోతి వెలిగించబడును. రాత్రి 9 గంటలకు రాజనాలబండ లక్ష్మీనరసింహస్వామి వీరాంజనేయ స్వామి వారి ఉత్సవ విగ్రహమును ఊరేగింపు చేయబడును. ఉదయం ఆరు గంటల నుండి పూజలు అభిషేకాలు జరగబడును. మధ్యాహ్నం మూడు గంటలకు స్వామివారి తిరణాల, ఉట్లో ఉత్సవం జరుపబడునని, భక్తులచే అన్నదాన కార్యక్రమం ఉంటుందని కార్య నిర్వహణ అధికారి, మరియు గ్రామ పెద్దలు తెలిపారు. తిరుణాలలో లడ్డు ప్రసాదం విక్రయించుకునే హక్కును బోయకొండ శివ రూ.82 వేలకు పాట పాడి దక్కించుకున్నారు. అనంతరం తిరణాల నిర్వహణ తీరును చర్చించుకున్నారు.ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# బోయకొండలో భక్తుల నిలువు దోపిడి

### - ఇష్టానుసారం తలల అమ్మకాలు -ఇష్టం ఉంటే తీసుకో లేకపోతే వెళ్ళు







**పుంగనూరు ప్రతినిధి 10 ఆగస్టు (రిపబ్లిక్ న్యూస్)**
చిత్తూరు జిల్లా, చౌడేపల్లి మండలం, దిగువపల్లి గ్రామ పంచాయతీ లో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానం లో చిన్నబోగం, పెద్దబోగం సమర్పించే చోట భక్తులను నిలువునా దోచుకుంటున్నారు. గతం లో చిన్న తల ఐతే నాలుగు వందలు, పెద్దతల ఐతే ఏడు వందలు అమ్ముచుండేవారు, ఐతే ప్రస్తుతం అమ్మవారి బలిపీఠం వద్ద కాంట్రాక్టర్ చెప్పినదే రేటు అన్నట్లుగా ఉంది.చిన్నతల పన్నెండు వందలు, పెద్దతల పదిహేడు వందలు అమ్ముతున్నారు. ఇది ఏమని అడిగితే మాకేమి ఊరికే రాలేదు,కోట్లు ఖర్చు పెట్టి వేలం పాట పాడాము, మేము సంపాదించుకోవద్దా అంటూ భక్తులతో వాగ్వివాదానికి దిగుచున్నారు. భక్తులకు మద్దత్తుగా ఎవరైనా వస్తే ఎలా అని అడిగితే వాళ్ళకేమైనా కొమ్ములున్నాయా, వాళ్ళు మనుషులు కారా అంటూ సమాధానం ఇచ్చారు. అంతే కాకుండా వేటను నరకడంలో కూడా తమదైన శైలి చూపిస్తున్నారు. పొట్టేలును నరకాలంటే తలనరికే వాళ్ళకు వంద ఇస్తే తల దగ్గరకు నరుకుతాడు, వంద ఇవ్వక పోతే ముందరి కాళ్ళ వద్దకు నరుకుతాడు, అంతే కాకుండా కోడిని కోయాలంటే పది, ఇరవై సమర్పించుకోవాల్సిందే, ఈ విధముగా భక్తులను నిలువు దోపిడి చేస్తుంటే, చిన్నభోగం, పెద్దభోగం టికెట్ల వ్యవహారం లో ఈమధ్య ఆరు మంది సిబ్బంది పై వేటుపడి విచారణ జరుగుతుంది, అంతే కాకుండా గతం లో బలిపీఠం వద్దనే ఒక దేశరక్షకుడైన జవాన్ పై చిన్నభోగం, పెద్దభోగం విషయమై దాడిజరిగిన సంఘటన కూడా జరిగినది, ఇన్ని జరుగు తున్ననూ దేవాదాయ శాఖ అధికారులు పట్టించుకున్న ధాఖలా లేదు. ఈ విషయం పైన కార్యనిర్వాహణ అధికారిని వివరణ అడుగగా అతను గతం లో అమ్మవారి బలిపీఠం వద్ద ధరల పట్టిక ఉంచడం జరిగింది.ఇవన్నీ మా దృష్టికి వచ్చిందని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళామని, వారి నుండి ఉత్తర్వులు వచ్చిన వెంటనే తగు చర్యలు తీసుకుంటామని, ప్రస్తుతం పాలక మండలి ఏర్పాటుకు దేవాదాయ శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది, పాలక మండలి సభ్యులు నియామకం కొరకు అధికారులు సన్నాహాలు సిద్ధం చేస్తున్నారని ఈఓ ఏకాబంరం తెలియజేశారు.

# ఇటీవల మరణించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబ సభ్యులను పరామర్శించిన చల్లా రామచంద్రా రెడ్డి



**పుంగనూరు ప్రతినిధి 10 ఆగస్టు ( రిపబ్లిక్ న్యూస్)**
పుంగనూరు మండలం ఆరడిగుంట పంచాయతీ జెవ్వుకొత్తూరులో తెలుగుదేశం పార్టీ కార్యకర్త కార్తిక్ కుమార్ నాయుడు మరియు వనమలదీన్నే గ్రామానికి చెందిన రంగస్వామి నాయుడు ఇటీవల మృతిచెందినారు కాగా నేడు మరణించిన వారి కుటుంబ సభ్యులను చల్లా రామచంద్రా రెడ్డి వారి గృహాలకు వెళ్లి పరమార్శించి నేను మరియు పార్టీ ఎల్లవేళలా మీకు అండగా ఉంటాను అని తెలియచేసారు. దానితోపాటు సింగిరి గుంట పంచాయతీ నందు హంద్రీనీవా కాలువ పనులను పరిశీలించి తమకు కేటాయించిన పనులను త్వరగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్లకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చల్లా రామచంద్రారెడ్డి వెంట పుంగనూరు మండల అధ్యక్షులు మరియు పుంగనూరు పట్టణ 5మెన్ కమిటీ సభ్యులు తెలుగుదేశం పార్టీ శ్రేణులు కార్యకర్తలు మరియు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేద దళిత కుటుంబానికి న్యాయం జరగాలనుకున్న బాధ్యతలు

# రిపబ్లిక్ న్యూస్ లో వచ్చిన కథనం మేరకు


నిరుపేద దళిత కుటుంబాన్ని ఆదుకోవాలి

**కుప్పం,రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 10**
ఆ నిరుపేద కుటుంబానికి కన్నీరు మున్నేరు,అవుతున్న కుటుంబం బాధ్యత కుటుంబాల్ని ఆదుకోవాలి అంటూ ఆవేదన అలా చేయలేని పక్షాన పేదల పక్షాన నిలబడి బహుజనసేన పోరాటాన్ని కూడా సిద్ధమంటున్న బహుజనసేన నాయకులుఈ సంఘటన జరిగిన విషయం అందరికీ తెలిసినది గురువారం ఆర్టీసీ బస్సు ప్రమాదంలో మోహన్ బాబు 18 సంవత్సరాలు కాదా ఈరోజు 10/ 8/ 25 నా రమాదేవి హాస్పిటల్ తిరుపతి లో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. అది చిన్న వయసులోనే భర్త లేని తల్లికి తోడుగా ఉండాల్సిన కుమారుడు చనిపోవడంతో తల్లి కన్నీరు అవుతుంది కానీ ఈరోజు రమాదేవి హాస్పిటల్ చికిత్స పొందుతూ అబ్బాయి మరణించడం జరిగినది ఈ కుటుంబానికి కన్నీటి భాష్పాలు మిగిలించారు కావున ఈ ఘటనకు సంబంధించిన వారి మీద అధికారులు చర్యలు తీసుకోవాలి అంటూ డిమాండ్ బహుజనసేన రాష్ట్ర కార్యదర్శి గోవిందప్ప,

# గంటల రోజుల్లోనే సొంత గూటికి చేరిన తెలుగుదేశం పార్టీ నాయకులు



**పుంగనూరు ప్రతినిధి 10 ఆగస్టు (రిపబ్లిక్ న్యూస్)**
మండలంలోని ఆమినిగుంట పంచాయతీ, సింగిరిగుంట గ్రామంలో ఆదివారం ఉదయం కొందరు వైసిపి నాయకుల ప్రోద్బలంతో తంబళ్లపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి సమక్షంలో కొంతమంది తెలుగుదేశం పార్టీ నాయకులను మభ్యపెట్టి నాగరాజు నాయుడు, నరేష్ నాయుడు, రాజశేఖర్ నాయుడు తదితరులకు వైసిపి కండువా వేసి పార్టిలోకి ఆహ్వానించారు.అయితే వెంటనే జరిగిన తప్పిదాన్ని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుల సహాయంతో మండల అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి (చిట్టి) వివరించారు. అనంతరం నియోజకవర్గ ఇంచార్జి వర్యులు చల్లా రామచంద్రారెడ్డి సమక్షంలో తిరిగి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారు మాట్లాడుతూ ఎదో క్షణికావేశంలో తప్ప ఇష్టపూర్వకంగా వైసిపి కండువా కప్పుకోలేదని ఇకమీదట ఇలాంటి పొరపాటు చేయకుండా కన్నతల్లిలాంటి పార్టీ అయిన తెలుగుదేశం పార్టీని విడిచివెళ్లే ప్రసక్తే లేదని తెలిపారు.చల్లా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ వైసిపి పార్టీ నాయకులు ఇకనైనా ఇలాంటి చర్యలు ఆపాలని,ఇదివరకే పార్టిలో చేరిన గంటల వ్యవదిలోనే తిరిగి తెలుగుదేశం పార్టీలో చేరిన సందర్భాలు వున్నాయని గుర్తు చేరారు.ఈ కార్యక్రమములో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొద్దు నిద్ర వీడి రైతులకు ఎరువులు అందించండి

### - పెద్దింటి పున్నం, బీజేపీ కోటపల్లి మండల సీనియర్ నాయకుడు



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 10. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :**
మంత్రివర్యా మొద్దు నిద్రను వీడి తమ నియోజకవర్గంలోని రైతులకు ఎరువుల అందించాలని కోటపల్లి మండల బీజేపీ సీనియర్ నాయకుడు పెద్దింటి పున్నం సూచించారు. ఈ సందర్భంగా ఆదివారం రోజున కోటపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహారిస్తున్న తీరుపై పున్నం మండిపడ్డారు. మోడీ ప్రభుత్వం సబ్సిడీ ఎరువుల నిమిత్తం అందించిన దాదాపు 40వేల కోట్ల రూపాయలను దోచుకొని నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మొండి చేపిస్తుందని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలో యూరియా కొరత విపరీతంగా ఉన్నప్పటికీ స్థానికంగా ఉన్న మంత్రివర్యులు సైతం రైతుల సమస్యలను పట్టించుకోకుండా రైతుల ఉసురు తీస్తున్నారని, ఇప్పటికైనా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, అధికార యంత్రాంగం ఎరువుల కొరతపై దృష్టి సారించి రైతులకు సరిపడా ఎరువులను అందుబాటులోకి తీసుకురావాలని, లేని పక్షంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో తీవ్ర ఆందోళనలు చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ప్రజల ముందు ఎండగడతామని పున్నం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి మండల బీజేపీ వైస్ ప్రెసిడెంట్ పెద్దింటి లచ్చన్న, జనరల్ సెక్రటరీ కందుల వెంకన్న, కార్యదర్శి దుర్గం సంధ్య, బూత్ అధ్యక్షుడు రాళ్లబండి శ్యాం సుందర్, సీనియర్ నాయకులు సేగం చంద్రయ్య, దుర్గం నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి సేవలో జనసేన ఇంచార్జ్ చిన్న రాయల్



**పుంగనూరు ప్రతినిధి 10 ఆగస్టు (రిపబ్లిక్ న్యూస్)**
బోయకొండ గంగమ్మ అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న జనసేన పుంగనూరు ఇన్చార్జి చిన్నరాయాల్. పుంగనూరు నియోజకవర్గ ప్రజలు అమ్మవారి కటాక్షంతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత ఆయన వేదపండితులచుచే ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో చౌడేపల్లి జనసేన మండల పార్టీ అధ్యక్షులు మనేరి హేమంత్ కుమార్, హర్షవర్ధన్, శ్రీనివాసులు మరియు జనసేన నాయకులు ఉన్నారు.

# సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో దారుణం

### అంబులెన్స్ వెళ్లడానికి దారి లేక గర్భిణిని భుజాలపై 2 కిలోమీటర్ల దూరం మోసుకెళ్లిన కుటుంబ సభ్యులు

### మార్గ మధ్యలో ఆడబిడ్డకు జన్మనిచ్చిన మహిళ



**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 11రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా నాగిల్ గిద్ద మండలం మున్యా నాయక్ తండలోకి అంబులెన్స్ వెళ్లేందుకు దారి లేక ఆశా వర్కర్ల సహాయంతో గర్భిణీ స్త్రీని 2 కిలోమీటర్ల వరకు భుజాలపై మోసుకెళ్లిన కుటుంబ సభ్యులు
మార్గమధ్యలోనే ఆడబిడ్డకు జన్మనివ్వగా, అంబులెన్స్ లో ఏరియా ఆసుపత్రికి తరలించిన కుటుంబ సభ్యులు, ఆశా వర్కర్లు తమ గ్రామానికి రోడ్డు వేయాలని ఎన్ని సార్లు డిమాండ్ చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మున్యా నాయక్ తండా వాస్తవ్యులు

# గంగినేపల్లి బ్రిడ్జిని యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయండి

**పంచాయతీరాజ్ అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం**

**ఎమ్మెల్యే సునీత ఆదేశాల మేరకు వర్షానికి దెబ్బతిన్న బ్రిడ్జిని పరిశీలించిన టిడిపి నాయకులు**



**అనంతపురం, రాప్తాడు, ఆగస్టు 10,(రిపబ్లిక్ న్యూస్):** శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి దెబ్బతిన్న చెన్నేకొత్తపల్లి మండలం గంగినేపల్లి బ్రిడ్జికి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. సమీప గ్రామాల పరిధిలో గత రాత్రి భారీ వర్షం కురవడంతో బ్రిడ్జి పూర్తిగా దెబ్బతింది. దీంతో గంగినేపల్లి, ఎర్రోనిపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాలతో పాటు ఎస్టీ కాలనీల ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పరిటాల సునీత బ్రిడ్జిని పరిశీలించి మరమ్మతులకు అంచనాలు వేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే టిడిపి నాయకులను కూడా అక్కడికి వెళ్లి పరిస్థితి పరిశీలించాలని సూచించారు. ఈ మేరకు అధికారులు, టిడిపి నాయకులు ఎల్.నారాయణ చౌదరితో పాటు ఇతర నాయకులు బ్రిడ్జిని పరిశీలించారు. ఇప్పటికే ఈ మార్గంలో రోడ్డు నిర్మాణానికి అంచనాలు కూడా సిద్ధం చేశారు. అయితే గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల భారీ వర్షానికి బ్రిడ్జి దెబ్బతినే పరిస్థితి వచ్చిందని టిడిపి నాయకులు అన్నారు. గతంలో గ్రామస్తులు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా.. వైసీపీ నాయకులు పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం ఆరు లక్షల రూపాయల మండల నిధులతో తాత్కాలిక మరమ్మతు పనులు చేసి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు. పనులు కూడా వెంటనే ప్రారంభించాలని ఆమె సూచించారు.

## బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ.. పై ఇంటింట ప్రచారం



**అనంతపురం సంక్షేమం, ఆగస్టు 10,(రిపబ్లిక్ న్యూస్):** " బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ" కార్యక్రమం నిర్వహించిన అనంతపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షుడు, కార్పొరేటర్ మొఘల్ సైఫుల్లా బేగ్ బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమానికి అడుగడుగున్న అపూర్వ ఆదరణ.సూపర్ సిక్స్ పథకాలంటూ మోసం చేసి అధికారంలోకి వచ్చిన చంద్ర బాబు, ఆడబిడ్డ నిధి, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, మరియు రైతులకు ఏ ఒక్క పంటకు నష్టపరిహారం చెల్లించలేని చేతకాని ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ అనంతపురం జిల్లా కార్యదర్శి ఆలమూరు శ్రీనివాస రెడ్డి , SC సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులేసు , అనంతపురం నియోజకవర్గం మైనారిటీ కార్యదర్శి షేక్ జావీద్ , హుస్సేన్ పీరా , శర్మియా , ఆదినారాయణ రెడ్డి ,జాకీర్ , అకీబ్ ,మనోజ్ , నకీబ్ , తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో బాధ్యతగా మెలగాలి

**నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి**





**అనంతపురం ఎడ్యుకేషన్, ఆగస్టు 10,(రిపబ్లిక్ న్యూస్):** నేటి సమాజంలో విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరు బాధ్యతగా మెలగాలని నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి తెలిపారు. సాయి నగర్ మూడవ క్రాస్ లోని శశికళ లేడీస్ హాస్టల్ లో విద్యార్థినీలకు నిర్మలమురళి అవగాహన సదస్సును ఏర్పాటు చేసి మాట్లాడారు. శశికళ లేడీస్ హాస్టల్ లో చదువుకునే అమ్మాయిలతో పాటు ఉద్యోగం చేసే మహిళలు ఉంటారన్నారు. అలాగే ఆరోగ్య సమస్య నిమిత్తం వారం రోజులు డాక్టర్ గారి పర్యవేక్షణలో ఉండవలసిన మహిళలు కూడా ఇక్కడ సదుపాయం కల్పిస్తూ ఉండటం అభినందనీయం అన్నారు. హాస్టల్ వాతావరణం ప్రశాంతంగా ఉందని, విద్యార్థులకు మహిళలకు ఇక్కడ ఉన్న భవనం అనుకూలంగా ఉందన్నారు. ఇంటి లాంటి భోజనం, వైఫై సదుపాయం బాగున్నాయని కొనియాడారు. విద్యార్థులు సమాజంలో ఒడిదుడుకుల విషయంలో జాగ్రత్తలు పాటించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. తాము ఎక్కడ ఉండి చదువుకుంటున్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. కార్యక్రమంలో హాస్టల్ నిర్వాహకురాలు లక్ష్మి , సువర్ణ, కావ్య, సుమిత్ర, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే దగ్గుపాటి జన్మదిన వేడుకలు

**పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన టిడిపి నాయకులు**



**అనంతపురం కల్చరల్, ఆగస్టు 10, (రిపబ్లిక్ న్యూస్):** నగరంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు, బీసీ సెల్ నాయకుడు జోగి రాజేంద్ర, టిడిపి నాయకుడు రూపనగుడి రవి రాయల్ అధ్వర్యంలో నగరంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. నగరంలో పలు అనాథ ఆశ్రమాలతో పాటు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ జన్మదినం సందర్భంగా ఈ సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఆరోగ్యంగా జీవించాలని ఆ దేవుణ్ణి ప్రార్థిస్తున్నామన్నారు. అనంతపురం నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తోనే సాధ్యమన్నారు. అనంతపురం ప్రజల ఎన్నో ఏళ్ల సమస్య అయిన డంపింగ్ యార్డు కు పరిష్కారం చూపారన్నారు. రానున్న రోజుల్లో అనంతపురం నగరం మరింత అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమాలలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొత్త కోర్సులు

**కుప్పం రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 10**

విద్యార్థులు తల్లితండ్రుల కోరిక మేరకు ఈ విద్యా సంవత్సరం నుంచి కుప్పం ప్రభుత్వా డిగ్రీ కళాశాలలో %దీదీూా, దీజూా% కోర్సులను అందుబాటులోకి ఇచ్చినట్లు ప్రిన్సిపాల్ చిదంబరం తెలిపారు. నీ కోర్సులకు ఉన్న డిమాండ్ నేపథ్యంలో ఏఐసిటీఈ న్యూఢిల్లీ నుంచి అనుమతి పొందినట్లు పేర్కొన్నారు ఆగస్టు 18 నుండి ఆన్లైన్ అడ్మిషన్లు ప్రారంభం కానున్నట్లు ఆయన ఆయన స్పష్టం చేశారు.

# ఘనంగా ఎమ్మెల్యే దగ్గుపాటి జన్మదిన వేడుకలు







**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 10,(రిపబ్లిక్ న్యూస్):** నగరంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అర్బన్ కార్యాలయంలో ఆదివారం భారీగా తరలివచ్చిన కార్యకర్తలు అభిమానులు నాయకులు మధ్యలో తన పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

ఎమ్మెల్యే దగ్గుపాటి కుటుంబసభ్యులు నగరంలోని పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నియోజకవర్గంలోని 50 వార్డులు, 4 పంచాయతీల్లో సేవా కార్యక్రమాలు చేపట్టారు.దగ్గుపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

దగ్గుపాటి అశ్రిత ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు.అనాథ శరణాలయంలో వస్త్రాలు, స్కూల్ పిల్లలకు యూనిఫాంలు పంపిణీ చేశారు. అనంతరం నారాయణపురం పంచాయతీలో మహిళలకు వస్త్రాలు పంపిణీ చేశారు. టీడీపీ కార్యాలయంలో కార్యకర్తల సమక్షంలో భారీ కేట్ కట్ చేశారు. భారీగా తరలివచ్చిన కార్యకర్తలు, నాయకులు అభిమానులు ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ రకాల పండ్లతో తయారుచేసిన ఖరీదైన గజమాలను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు క్రేన్ ద్వారా వేశారు.

### నేత్రదానం చేసిన ఎమ్మెల్యే దంపతులు



ఎమ్మెల్యే దగ్గుపాటి జన్మదిన సందర్భంగా తన మరణానంతరం నేత్ర దానం చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దంపతులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆలంబన జనార్ధన ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన చేపట్టారు.

రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సంయుక్తంగా కార్యక్రమం నిర్వహించారు. దగ్గుపాటి ముందుగా తన నేత్రాలను దానం చేసేందుకు ముందుకొచ్చారు. ఎమ్మెల్యేతో పాటు దగ్గుపాటి సతీమణి శ్రీలక్ష్మి , కుమార్తె అశ్రిత నేత్రదానం చేశారు. ప్రతి ఒక్కరూ నేత్ర దానం చేసేందుకు ముందుకు రావాలని దగ్గుపాటి పిలుపునిచ్చారు. మన మరణం తర్వాత మరొకరికి వెలుగునివ్వొచ్చని పేర్కొన్నారు.ఇది దేవుడు మనకిచ్చిన మంచి అవకాశమన్న దగ్గుపాటి తెలియజేశారు.

### ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెట్టిన బిక్ష ఈ ఎమ్మెల్యే పదవి

నాకు వచ్చిన ఈ ఎమ్మెల్యే పదవి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెట్టిన బిక్షేనని దగ్గుపాటి అన్నారు. ఈ మాటను నేను ఎక్కడైనను గర్వంగా చెప్పుకుంటానన్నారు. నేను ఈ స్థాయిలో ఉన్నానంటే ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కారణమని ,ఇంత పెద్ద అనంతపురం నగర ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించారన్నారు. తమపై మీరు చూపిస్తున్న ప్రేమ అభిమానం ఎప్పటికీ మరువలేనన్నారు. నాకు శక్తి ఉన్నంత వరకు మీకు మేలు చేసేందుకు కృషి చేస్తానన్నారు.నియోజకవర్గ అభివృద్దే నా ధ్యేయమానీ ,రానున్న నాలుగేళ్లలో అభివృద్ధి చేసి మీ రుణం తీర్చుకుంటాననీ ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు.

# రైతుల సంక్షేమమే చంద్రన్న ధ్యేయం

**అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.10వేల కోట్లు రైతు ఖాతాల్లో జమ**

**పార్టీకి కష్టపడి పనిచేసిన కార్యకర్తకు తగిన గుర్తింపు ఇస్తాం -మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**







**శ్రీ సత్యసాయి,బుక్కపట్నం, ఆగస్టు 10, (రిపబ్లిక్ న్యూస్):** రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం మండలం గూనిపల్లి ప్రాథమిక సహకార సొసైటీ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆదివారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంతకుముందు గూనిపల్లి గ్రామానికి విచ్చేసిన మాజీ మంత్రికి టిడిపి కార్యకర్తలు పూల వర్షం కురిపిస్తూ టపాసులు పేలుస్తూ డప్పు వాయిద్యాలు వాయిస్తూ అపూర్వ స్వాగతం పలికారు.భారీ సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలతో కలిసి గ్రామంలో చైతన్య రథంపై మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి గూనిపల్లి సింగిల్ విండో అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి డైరెక్టర్ ఏలూరి శ్రీరాములు , మండల టిడిపి కన్వీనర్ మల్లి రెడ్డి,టీడీపీ సీనియర్ నాయకులతో కలిసి ఊరేగింపుగా ప్రాథమిక సహకార సొసైటీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్రంలోని 46 లక్షల రైతు కుటుంబాలకు సుమారు 10వేల కోట్లు రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేసినట్లు తెలిపారు. దేశంలోనే అత్యధిక పెన్షన్ మంజూరు చేస్తున్న ఏకైక ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ మాత్రమే అన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా రాష్ట్రంలో రూ 8700 కోట్లు తల్లి ఖాతాలో నిధులు మంజూరు చేసామని తెలిపారు. మంచి చేసిన కూటమి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నీ ప్రజలు జీవితాంతం గుర్తుపెట్టుకోవాలని సూచించారు.టీడీపీకి కష్టపడిన కార్యకర్తలకే ప్రభుత్వంలో తగిన గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు.పార్టీకి కష్టపడిన కార్యకర్తలకు ప్రభుత్వ పదవుల్లో పట్టం కడతామని తెలిపారు పనిచేయని వారిని పక్కన పెట్టి తీరుతామని హెచ్చరించారు. టిడిపి కార్యకర్తల సంక్షేమమే టిడిపి ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఈ ప్రాంత ప్రజల సంక్షేమం కోసం రాత్రనకా పగలనక అహర్నిశలు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఈ కష్టం వచ్చినా తాను అండగా నిలుస్తూ ఆపద్బాంధువుల ఆదుకుంటున్నానని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి గుర్తు చేశారు. పల్లె రఘునాథ్ రెడ్డి ప్రాణం ఉన్నంత వరకు పుట్టపర్తి ప్రజల కోసం నా తుది శ్వాస ఉన్నంతవరకు పనిచేస్తానని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి స్పష్టం చేశారు. అనంతరం గూనిపల్లి ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు శ్రీరాములు ,మండల కన్వీనర్ మల్లిరెడ్డి ,ప్రధాన కార్యదర్శి గంగాధర్, సొసైటీ అధ్యక్షుడు అప్పస్వామి, చెన్నకృష్ణ ,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సెల్ఫీ ఛాలెంజీలతో గద్దనెక్కారు .. మరి అభివృద్ధి ఎక్కడ

**టిడ్కో ఇల్లు నేడు అసాంఘిక కార్యక్రమాలకు నిలయం**

**టిడ్కో ఇల్లు పూర్తిచేసి పేద ప్రజలకు అందివ్వాలని డిమాండ్ కాంగ్రెస్ సమన్వయకర్త గౌని ప్రతాపరెడ్డి**





**అనంతపురం, రాయదుర్గం, ఆగస్టు 10, (రిపబ్లిక్ న్యూస్):** మండల పరిధిలోని మల్లాపురం లేఅవుట్ వద్ద 2018 వ సంవత్సరంలో టిడిపి పాలనలో శంకుస్థాపన చేసిన టిడ్కో ఇల్లు నేటికి పూర్తిచేసి పేదలకు ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్న కాల్వ శ్రీనివాసులు సెల్ఫీ చాలెంజీల మీద సెల్ఫీ చాలెంజిలు పెట్టి తనను గెలిపిస్తే ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తానని గద్దెనెక్కిన ప్రస్తుత ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు అభివృద్ధి ఎక్కడ అంటూ ప్రశ్నించారు. శంకుస్థాపన చేసిన రోజు ప్రస్తుతం కూడా డబుల్ ఇంజన్ సర్కార్ నే అధికారంలో ఉంది కదా ఎందుకు కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయినప్పటికీ ఒక్క ఇటుక కూడా వేయకుండా నిర్లక్ష్యంగా ఉన్నారో ప్రజలకు చెప్పాలన్నారు. ఆరు నెలల్లోగా టిడ్కో ఇండ్లను పూర్తి చేసి పేద ప్రజలకు అంది ఇవ్వకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాస్తారోకోలు ధర్నాలు చేపట్టడానికి సిద్ధమవుతామని గౌని ప్రతాపరెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నియోజకవర్గంలో ఏ నాయకుడికి ఇవ్వనంత మెజారిటీని కాల్వ శ్రీనివాసులకు ఇస్తే అభివృద్ధిలో మాత్రం శూన్యమని విమర్శించారు. అసలే టిడ్కో ఇళ్లను నాసిరకంగా నిర్మించారని అదేదో పేద ప్రజలకు త్వరితగతిన పూర్తి చేసి సొంతింటి కలను నెరవేరిస్తే కనీసం ఓ పదేళ్లయిన ఆ పేద ప్రజలు ఆ ఇంటిలో జీవనం సాగించే అవకాశం ఉంటుందన్నారు. ఆర్థిక శాఖ మంత్రి మన జిల్లా వ్యక్తిగా ఉన్నప్పటికీ నిధులు ఎందుకు విడుదల చేయడం లేదో అడగాలన్నారు. అసంపూర్తిగా ఆగిపోయిన పేదల టిడ్కో ఇళ్ళ నిర్మాణాలు ప్రస్తుతం అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారాయని విమర్శించారు. ఏడాదిలోనే అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్న ఎమ్మెల్యే కాలువ ఎందుకు టిడ్కో ఇల్లల నిర్మాణాలను పూర్తి చేయలేదో చెప్పాలని ప్రశ్నించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఊరు వాకిలి అనిల్ కుమార్, టౌన్ కన్వీనర్ జయన్న,మైనారిటీ నాయకుడు బిలాల్,పట్టణ నాయకులు జి మహబూబ్ బాషా,నాయకులు వసంత్ కుమార్ గౌడ్ ,రఫీక్ పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం RNI No./2023/87888

సోమవారం 11 ఆగస్టు 2025

## నందిగామ పట్టణం 13వ వార్డులో బాబు షూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమం

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు 10 (రిపబ్లిక్ న్యూస్)**




వైఎస్ఆర్ సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి, నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, MLC మొండితోక అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు బాబు షూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా నందిగామ పట్టణం 13వ వార్డులో పట్టణ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ మస్తాన్ ఆధ్వర్యం లో రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టోని గుర్తుకు తెస్తూ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ హామీలతో సహా వందకు పైగా హామీలను ప్రకటించారని, అయితే అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఒక్క పథకం కూడా సరిగ్గా అమలు కాలేదని ప్రజలకు వెన్నుపోటు పొడిచిన బాబును మనమందరం ప్రశ్నించి ప్రజలకి తెలియజేయా లని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పబ్బరాజు జగన్, సాయి, ముప్పల శ్రీను, రాచురి సీతారామ్, షేక్ జాఫర్, యరగొర్ల రామారావు, నెలకుదిటి శివానాగేశ్వరరావు, షేక్ మున్నా, షేక్ సుభాని మేస్త్రి, తోట అంజరావు, గాడిపర్తి రామకృష్ణ, షేక్ కమాల్, అనుమోలు పార్థసారధి, పరిసే మల్లి, ఆవుల విజయ్,యర్రమర్ల సుబ్బారావు, షేక్ షరీఫ్, మల్లారెడ్డి, నాగిరెడ్డి, బుచ్చిరెడ్డి, మాడుగుల నాగమ్మ, జ్యోతి, పలువురు నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకులు కందూరు జానారెడ్డిని ఘనంగా సత్కరించినవసంత కృష్ణ ప్రసాదు





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు 10 (రిపబ్లిక్ న్యూస్)** తెలంగాణా రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి మాజీ పిసీసీ అధ్యక్షుడు కందూరు జానారెడ్డికి సాదర స్వాగతం పలికిన మాజీ హోం శాఖ మంత్రి వసంత నాగేశ్వర రావు మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాదు.ఆదివారం నాడు నందిగామ మండలం ఐతవరం గ్రామం లోని వసంత స్వగృహానికి విచ్చేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కందూరు జానారెడ్డికి మైలవరం శాసన సభ్యులు వసంత కృష్ణ ప్రసాదు శాలువాతో, కోండపల్లి బోమ్మతో ఘనంగా సత్కరించారు. అనం తరం మాజీ హోంశాఖ మంత్రి వసంత నాగేశ్వరరావుతో కలిసి బ్రెక్ ఫాస్ట్ చేసి కోద్ది సేపు మాట్లాడారు.

## డ్రైనేజీ నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు 10 (రిపబ్లిక్ న్యూస్)**



జగయ్యపేట మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు, గాయత్రి అపార్ట్మెంట్స్, చాకలి బజార్ అద్దాల బజార్ ప్రాంతాల్లో ?6 లక్షల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణ పనుల శంకు స్థాపన కార్యక్రమం ఈరోజు ఘనంగా జరిగింది. ఈ పనులు 15వ ఫైనాన్స్ %CRDA% నిధుల సహాయంతో అమలు కానున్నాయి. ఈ కార్యక్రమంలో గౌరవనీయ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, 20వ వార్డు కౌన్సిలర్ నోముల స్వప్న, స్థానిక కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది వార్డు ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "పట్టణంలోని ప్రతి మూలకు అభివృద్ధి చేర్చడమే మా సంకల్పం. పాత డ్రైనేజీ వ్యవస్థలు ఉన్న ప్రాంతాల్లో కొత్త నిర్మాణం ద్వారా ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రతను కాపాడేందుకు కృషి చేస్తున్నాం" అని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ. "ప్రజల సమస్య లను ప్రాధాన్యంగా తీసుకుని పరిష్కరిస్తున్నాం. ఈ పనులు పూర్తయ్యాక వర్షాకాలంలో నీరు నిల్వ సమస్యలు తగ్గి, మరింత పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడుతుంది" అన్నారు. వార్డు కౌన్సిలర్ నోముల స్వప్న మాట్లాడుతూ. "మన వార్డు ప్రజల తరఫున ఈ పనులకు నిధులు మంజూరు చేసినందు కు ఎమ్మెల్యేకి, మున్సిపల్ చైర్మన్ కి కృతజ్ఞతలు. ఈ పనులు సమయానికి పూర్తవు తాయని నమ్ము తున్నాను" అన్నారు. స్థానిక ప్రజలు ఈ అభివృద్ధి పనులు ప్రారంభ మైనందుకు హర్షం వ్యక్తం చేశారు.

## ఈ నెల 11వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ

### జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు 10 (రిపబ్లిక్ న్యూస్):** ఈ నెల 11వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కా రానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజల కు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను **Meekosam.ap.gov.in** వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఏబీఎన్ మాధవ్ జన్మదిన వేడుకలు





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు 10 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర అధ్యక్షులు ఏబీఎన్ మాధవ్ జన్మదిన వేడుకలు నిర్వహించ డం జరిగింది ఈ కార్యక్రమంలో కన్వీనర్ తోర్లకొండ సీతారామయ్య పట్టణ అధ్యక్షులు మునగంటి కామేశ్వరరావు కొకన్వీనర్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు పులిపాటి లక్ష్మణరావు బండారు కేదార్నాథ్ శర్మ రాఘవ నరసింహారావు వేణు సతీష్ శ్రీనివాస్ రావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఈనెల 17న జోగిపేటలో జరిగే గ్రామపంచాయతీ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా కార్యదర్శి జి సాయిలు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 11రిపబ్లిక్ న్యూస్** ఆదివారం నారాయణఖేడ్ లో సిఐటియు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి సిఐటియు జిల్లా కార్యదర్శి జి సాయిలు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి సాయిలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల కంటే ముందు జిపి కార్మికులకు మేము అధికారంలోకి వస్తే 18000 పెంచుతామని ఇచ్చిన ఆమెని నిలబెట్టుకోవాలని అన్నారు అలాగే మల్టీపర్పస్ విధానం తీసుకొస్తూ 51 జీ జను గత ప్రభుత్వం తీసుకొచ్చింది దాన్ని రద్దు చేయాలని అలాగే పెరుగుతున్న ధరలకు అనుకూలంగా జీతాలు పెంచాలని ఈఎస్ఐ పీఎఫ్




సౌకర్యం ఉద్యోగ భద్రత మరణిస్తే మట్టి ఖర్చులు లక్ష రూపాయలు ఎక్స్గ్రేషియా 10 లక్షలు ఇవ్వాలని కార్మికుని కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం కల్పించాలని కేంద్రం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని బడా కార్పొరేటు పెట్టుబడిదారీలకు అనుకూలంగా 10 గంటల పని విధానాన్ని అమలు చేయాలని కేంద్రం రాష్ట్రాలకు ఒత్తిడి చేస్తూ అమలు జరపాలని చూస్తుందని పని గంటలు పెంచితే కార్మికుల పై పని భారం పెరిగి అనారోగ్యానికి గురయ్య పరిస్థితి నెలకొంది కార్మికుల హక్కుల కోసం కార్మికుల కుటుంబాల జీవితాలు జీతాల కోసం తదితర అంశాలపై భవిష్యత్తు కారచరణ మహాసభ లో తీర్మానం చేస్తుందని అన్నారు కావున కార్మికులు అధిక సంఖ్యలో మహాసభలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.నారాయణఖేడ్ సిఐడి కార్యదర్శి రమేష్ నాయకులు సతీష్ కార్మికులు బాలయ్య అంజయ్య ఎల్లప్ప బాలప్ప నర్సింలు లక్ష్మి రేవతి తక్కరం లక్ష్మణ్ తదితరులు ఉన్నారు

## దేశ ప్రజలందరికీ రాజ్యాంగ ఫలితాలు దక్కాలి

### హైకోర్టు మాజీ జస్టిస్ బి.చంద్రకుమార్

**కోరుట్ల టౌన్, ఆగస్టు 08 (రిపబ్లిక్ న్యూస్)** రాజ్యాంగ ఫలితాలు ప్రజలందరికీ దక్కాలని హైకోర్టు మాజీ జస్టిస్ బి.చంద్రకుమార్అన్నారు. ఆదివారం కోరుట్ల పట్టణంలోని సినారే కళాభవన్లో వామపక్షాల, పూలే, అంబేద్కర్, మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం నేటి పరిస్థితులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో మాజీ జడ్జి చంద్రకుమార్ మాట్లాడుతూ దేశ ప్రజలు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, ఓటు అమ్ముకోవద్దని సూచించారు. రాజ్యాంగం పేదల పక్షాన నిలబడుతుందని, సమ సమాజంకై దేశ ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మానస వికాస రాష్ట్ర నాయకుడు డి.హనుమంతరావు






మాట్లాడుతూ మానవ హక్కులు ఈ దేశంలో భారత రాజ్యాంగం కల్పించిందని మనము హక్కులను కాపాడుకుంటూ రాజ్యాంగ బాధ్యతగా ఉండాలని తెలిపారు. దోపిడీని నిర్మూలించి, మహిళా రక్షణ కల్పించిందని అన్నారు. కులమత భేదం లేకుండా కూడా స్వేచ్ఛాయుతంగా జీవించవచ్చునని రాజ్యాంగంలో తెలియచేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ రాష్ట్ర కమిటీ సభ్యుడు చెన్న విశ్వనాథం, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు, ప్రధాన కార్యదర్శి ఎండి ముక్రం, ఎండి మౌలానా, సిపిఎం జిల్లా నాయకులు తిరుపతి నాయక్, కుంచం శంకర్, ఎండి రజియా, ఎల్ల పోచన్న, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు చింతా భూమేశ్వర్, గంగాధర్, కరీం, ప్రజాసంఘాల నేత పేట భాస్కర్, సమాజ్వాద్ పార్టీ నేత ముజాహిద్, సిపిఐ నాయకులు ములుగురి హనుమంతు, ఎత్తండి భూమన్న, గంగరాజు రాజయ్య, భారత్ బచావో నాయకుడు పిట్టల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణమ్మ తీరాన కళా ఝురి

- నృత్య పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులు
- ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకే ఈ వినూత్న చొరవ
- కళా సంపదను భావితరాలకు వారసత్వంగా అందించే ప్రయత్నం
- పర్యావరణ హిత జీవనశైలిపైనా అవగాహన పెంపొందించేందుకు మార్గం
- నగర ప్రజల మానసిక ఉల్లాసానికీ పోటీలు దోహదం
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు 10 (రిపబ్లిక్ న్యూస్)** నగర చిన్నారులు, యువతలో ఉన్న ప్రతిభను వెలికితీసి, గుర్తించి. భావితరాలకు కళా సంపదను వారసత్వంగా అందించేందుకు విజయవాడ గాట్ టాలెంట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ తెలిపారు. గత ఆదివారం మొదటి కేటగిరీలో ఆరేళ్లలోపు చిన్నారుల నృత్య పోటీలు జరగ్గా ఈ ఆదివారం హరిత బెరం పార్కులో రెండో కేటగిరీలో ఏడు నుంచి పదేళ్ల వరకు చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఉల్లాసంగా జరిగాయి. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ విజయవాడ అంటేనే కళలకు నిలయమని. ఈ కళా సంపద కనుమరుగు కాకుండా ఉండేందుకు, చిన్నారులు, యువతను ప్రోత్సహించేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేటి ఆధునిక జీవనశైలిలో ఎదురయ్యే ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందు కు, ఆరు రోజుల పాటు అలసిన మనసుల్లో కొత్త ఉత్తేజం నింపేం దుకు ప్రతి ఆదివారం నిర్వహిస్తు న్న ఈ పోటీలు దోహదం చేస్తున్నాయని. ఈ చొరవ ముమ్ముందు కూడా కొనసాగు తుందని కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు. సామాజిక చైతన్యానికీ మార్గం కళా ప్రదర్శనలు ద్వారా ప్రజల్లో వివిధ అంశాలపై సామాజిక చైతన్యం తీసుకొచ్చేందుకూ వీలవుతుందని. ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, పర్యావరణహిత మార్గాలు వంటివాటిపై ఈ ప్రదర్శనల ద్వారా అవగాహన పెంపొందిస్తున్నట్లు తెలిపారు. సుసంపన్న, ఆరోగ్య, ఆనంద ఆంధ్ర సాకారానికి పర్యావరణ పరిరక్షణ కీలకమని. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగానికి చెక్ పెట్టి. స్వచ్ఛతా మార్గంలో ప్రజలు పయనించేలా ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. నవ్య రాజధాని అమరావతికి గేట్వే అయిన విజయవాడను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు, రోల్ మోడల్గా నిలిపేందుకు జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ. వివిధ భాగస్వామ్య పక్షాల సహాయంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మని. పర్యాటకంగా కూడా అభివృద్ధి సాధించేందుకు ఇలాంటి వినూత్నకార్యక్రమా లను కొనసాగించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. వచ్చే ఆదివారం 11–15 ఏళ్ల కేటగిరీ లో నృత్య పోటీలు నిర్వహించ నున్నట్లు వెల్లడించారు.కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డా.డి.చంద్రశేఖర్, పెద్దసంఖ్యలో చిన్నారులు, తల్లిదండ్రులు, నగర ప్రజలు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ పథకం అమలు చేసినందుకు రైతన్నలు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కు కృతజ్ఞతగా భారీ ట్రాక్టర్ ర్యాలీ

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు10 (రిపబ్లిక్ న్యూస్)** కూటమి నేతలతో కలిసి విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా నందిగామలో ట్రాక్టర్ ర్యాలీ ఘనంగా నిర్వహించడం జరిగినది. స్థానిక సాయి అయ్యప్ప దేవాలయం వద్ద ర్యాలీని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య లాంచనంగా ప్రారంభిం చారు. ప్రధాన రహదారులు మీదుగా ట్రాక్టర్ ర్యాలీ రైతన్నల హర్షద్వానాలతో పండుగ వాతావరణంలో కొనసాగింది. పెద్ద ఎత్తున రైతులు తమ ట్రాక్టర్లతో ర్యాలీలో కదం తొక్కి ఉత్సాహంగా ముందుకు సాగారు. ఈ సందర్భంగా గాంధీ సెంటర్లో సౌమ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నదాతలకు ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేశారని చెప్పారు. దీనిలో తొలి విడతగా రాష్ట్ర ప్రభుత్వం రూ. 5000, పిఎం కిసాన్ పథకంలో కేంద్ర ప్రభుత్వం రూ. 2000 జమ చేసిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అన్నదాత లకు ఎప్పుడు అండగా ఉంటుం దని చెప్పారు. నందిగామలో గత వైయస్సార్సీపీ పాలనలో గత పాలకులు విగ్రహా రాజకీయాలు చేశారని ఆరోపిం చారు. ఆనాడు ఏకపక్షంగా జాతీయ, రాష్ట్రస్థాయి



నాయకులు విగ్రహాలను తొలగించారని తెలిపారు. కేవలం రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని మాత్రమే అందరికి కనిపించే లాగా పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రాగానే అన్ని విగ్రహా లకు సమన్యాయం చేస్తునామని హామీ ఇచ్చామని చెప్పారు. ఈ మేరకు నందిగామలో గాంధీ సెంటర్లో రోడ్డుపై ట్రాఫిక్ అడ్డంగా పెట్టిన రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని మున్సిపల్ అధికారులు తొలగిం చారని వివరించారు. దీనిలో ఎటువంటి రాజకీయాలకు తావు లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు, కూటమి నాయకులు, పాల్గొన్నారు.





## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి,



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 11రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంలోనికల్హేర్ మండలం అల్లిఖాన్ పల్లి గ్రామానికి చెందిన విస్లావత్ బుజ్జి బాయి గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 13,500 రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి, వారితోపాటు మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, నారాయణ,రాములు,గణపతి, శోభన్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...



**రాయికల్ పట్టణం ఆగస్ట్ 09 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ పట్టణంలో గాంధీ విగ్రహం దగ్గర యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.యువజన కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీకి గుండెకాయ లాంటిదని కొనియాడారు లోక్ సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ రాహుల్ గాంధీ గారి దృష్టి, నిత్యం యువజన కాంగ్రెస్ పై ఉంటుందని తెలిపారు యువజన కాంగ్రెస్ నాయకులకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాయికల్ పట్టణ అధ్యక్షులు బత్తిని నాగరాజు మండల్ ప్రెసిడెంట్ ఏలేటి జలంధర్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ రాకేష్ నాయక్ , జిల్లా జనరల్ సెక్రటరీ మహమ్మద్ షకీర్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు బాపురపు రాజీవ్ , మండల్ ఉపాధ్యక్షులు జక్కుల సాగర్ ,గుమ్మడి సంతోష్ యువజన కాంగ్రెస్ నాయకులు బొద్దుల శివ కుమార్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి,



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 11రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంలోనికల్హేర్ మండలం అల్లిఖాన్ పల్లి గ్రామానికి చెందిన విస్లావత్ బుజ్జి బాయి గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 13,500 రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి, వారితోపాటు మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, నారాయణ,రాములు,గణపతి, శోభన్ తదితరులు ఉన్నారు.

## సంగారెడ్డిలో ఈ నెల 11న ప్రజావాణికార్యక్రమం: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 11రిపబ్లిక్ న్యూస్**



సంగారెడ్డి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఈ నెల 11వ తేదీన ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ, ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు జిల్లా అధికారులు ప్రజల నుంచి నేరుగా వినతి పత్రాలు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## రేగోడు మండలాన్ని సంగారెడ్డి జిల్లాలో కలపాలి: నిరుద్యోగి భాస్కర్

**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 11రిపబ్లిక్ న్యూస్**



మెదక్ జిల్లాలోని రేగోడు మండలాన్ని సంగారెడ్డి జిల్లాలో కలపాలని సిందోల్ గ్రామ నిరుద్యోగి భాస్కర్ ఆదివారం విజ్ఞప్తి చేశారు. అందోల్ నియోజకవర్గ పరిధిలోని రేగోడు మండలాన్ని సంగారెడ్డి జిల్లాలో చేర్చడం వల్ల పరిపాలన సౌలభ్యం పెరుగుతుందని ఆయన తెలిపారు. ఈ డిమాండ్ కొన్నేళ్లుగా ఉందని, ఈ ప్రతిపాదనపై రేగోడు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.

## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే





**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 10 ( రిపబ్లిక్ న్యూస్ )**



జగిత్యాల అర్బన్ మండలం లోని తిప్పన్నపేట గ్రామంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమం లో భాగంగా రూ. 20 లక్షలతో నిర్మించిన పల్లె దవాఖాన ను జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ.50 లక్షలతో గ్రామంలో వేయనున్న సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలోనే గ్రామాల అభివృద్ధి మరింత వేగవంతం అయ్యిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో జగిత్యాల నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరుస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులుదామోదర్ రావు, ఎల్లా రెడ్డి, బాలముకుందం, నక్కల రవీందర్ రెడ్డి, రౌతు గంగాధర్, ములసపు లక్ష్మీ , మహేష్,డిఈ మిలింద్, ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీనివాస్, ఏఈ విజయ్, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### - బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సింహాచలం జగన్



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 10 ( రిపబ్లిక్ న్యూస్)**



కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత వాగ్దానాలు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సింహాచలం జగన్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని పాతగూడూర్, సూరారం గ్రామాల్లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు పార్టీ జెండా ఆవిష్కరించి, గ్రామ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జగన్ మాట్లాడుతూ మోసపూరితమైన హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో విఫలమైందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలంతా సంఘటితంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అల్లే వెంకటేష్ యాదవ్, రామడుగు రాజేష్, పడిదం నారాయణ, ఉప్పు రాజయ్య, ఉప్కమల్ల పరంధాములు, మారం జలంధర్ రెడ్డి, గాజుల మల్లేశం, మెరుగు జానీ, గాదం భాస్కర్, మేకల రాజేశం, చింతల తిరుపతి, ముక్తి చందు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ ఎన్నిక



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ధర్మారం ఆగస్టు 10 (రిపబ్లిక్ న్యూస్)** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రం లోని శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున గణపతి ఉత్సవ కమిటీనీ సభ్యులందరి సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది కమిటీ అధ్యక్షులుగా ఆవుల మహేష్ యాదవ్ వైస్ ప్రెసిడెంట్ మేడవేణి హరీష్ కోశాధికారిగా తుమ్మల రమేష్ యాదవ్ ప్రధానకార్యదర్శిగా పాలగాని అరుణ్ నక్క సాయి లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు సూలిగే శేఖర్ తుమ్మల చిలుకయ్య తుమ్మల తిరుపతి నలిగేటి సంతు తుమ్మల మహేష్ అర్కూటి రాజు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## పలువురిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు







**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 10 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణానికి చెందిన తాజా మాజీ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం సతీమణి ఇటీవల అనారోగ్యానికి గురై శస్త్ర చికిత్స చేయించుకోగా, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆదివారం ఆమెను పరామర్శించారు. అనారోగ్య కారణాలను అడిగి తెలుసుకుని, సరైన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సూచించారు. అనంతరం మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ సంఘ లింగం ఇటీవల అనారోగ్యానికి గురి కాగా, కోరుట్ల పట్టణంలోని సంఘ లింగం స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్, ఏలేటి మహిపాల్ రెడ్డి, ఎంబేరి సత్యనారాయణ, సురేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## నేడు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

### - అన్ని విద్యాసంస్థల్లో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ
### - మండల వైద్యాధికారి డా. పి.లవ కుమార్

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 10 ( రిపబ్లిక్ న్యూస్)**



నేడు సోమవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా ఉమ్మడి వెల్గటూర్( ఎండపల్లి, వెల్గటూర్) మండలంలోని అన్ని గ్రామాల్లోని 1 సంవత్సరం నుంచి 19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు ఉమ్మడి వెల్గటూర్ మండల వైద్యాధికారి డా. పి. లవ కుమార్ పేర్కొన్నారు. ఆల్బెండజోల్ మాత్రలను గ్రామాల్లోని అంగన్ వాడి కేంద్రాల్లో, ఆరోగ్య కేంద్ర సబ్ సెంటర్ లలో,ఆమ్ సెంటర్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అలాగే అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో పిల్లలందరికీ మాత్రలు అందజేయబడుతుందని వెల్లడించారు. గ్రామాల్లోని అధికారులు, ప్రజా ప్రతినిధులు, యువజన సంఘాలు, మహిళా సంఘాలతో పాటు అందరూ కూడా సహకరించి, ఈ కార్యక్రమం గురించి చైతన్యపరిచి, విజయవంతం చేయాలని డా. లవ కుమార్ కోరారు.

## బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శ





**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 10 ( రిపబ్లిక్ న్యూస్ )** జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలో ఇటీవలే వివిధ కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబాలను ఆదివారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. గొల్లపల్లి మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన పబ్బ అన్వేష్ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఎండపల్లి మండలం లోని రాజారాం పల్లి గ్రామానికి చెందిన బద్దెనపల్లి యోహాన్ ( పాస్టర్) తండ్రి పోచయ్య శనివారం అనారోగ్యంతో మృతి చెందగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట గొల్లపల్లి, ఎండపల్లి మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోస్కుల జలేందర్, సింహాచలం జగన్,పార్టీ నాయకులు చెవులమద్ది హనుమాండ్లు, కచ్చు కొమురయ్య, రమేష్, గంగారెడ్డి, బోయపోతు గంగాధర్, కోమల్ల జలంధర్, పడిదం నారాయణ, ఎండి. రియాజ్, మారం జలంధర్ రెడ్డి, మెరుగు జానీ, ఏలేటి కృష్ణారెడ్డి, గాజుల మల్లేశం, గాదం భాస్కర్, ఏలేటి అనిల్ రెడ్డి, బొంగాని సురేష్ గౌడ్, దేవి నరేష్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులున్నారు.

## చినుకు పడితే చిత్తడే...
## పట్టించుకోని పాలకవర్గం



**వికారాబాద్ ఆగష్టు 10(రిపబ్లిక్ న్యూస్ )** వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న రైతు బజాజర్ లో వర్షం పడిందంటే రైతులు కూరగాయలు అమ్ముకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిందే. వర్షం పడితే రైతు బజార్ లో చిత్తడి చిత్తడిగా అవుతుందని రైతులు వాపోతున్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి రైతులకు షెడ్లు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## బురుజుల పరిరక్షణపై రిటైర్డ్ జడ్జితో పేట భాస్కర్, చెన్న విశ్వనాథం మంతనాలు



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 10 (రిపబ్లిక్ న్యూస్)** చారిత్రక నేపథ్యం వున్న కోరుట్ల కోట బురుజుల పరిరక్షణకై అనేక రకాలుగా పోరాటాలు చేసినప్పటికీ లక్ష్యం నేరవేరడం లేదని, ఇక న్యాయ పరమైన ఉద్యమాలకు శ్రీకారం చుట్టేందుకు హైకోర్టు రిటైర్డ్ జడ్జి బి.చంద్ర కుమార్ తో తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్, సిపిఐ నేత చెన్న విశ్వనాథంలు మంతనాలు జరిపారు. ఆదివారం కోరుట్ల ఐబి గెస్ట్ హౌస్ లో జస్టీస్ చంద్రకుకమార్ ను కలిసిన కోట బురుజుల పరిరక్షణ సమితి నాయకులు పేట భాస్కర్, చెన్న విశ్వనాథంలు బురుజు స్థలాలకు సంబంధించిన పూర్వాపరాలు తెలియజేశారు. మూడు ఎకరాల ఇరవై ఒక గుంటల గురుజు స్థలాల్లో అనేక అక్రమ నిర్మాణాలు జరిగాయని, పురావస్తు శాఖ పరిధిలో దాదాపు రెండు వందల ఫీట్ల దూరంలో వున్న జివోలను రియల్టర్లు కొందరు స్థానిక రాజకీయ పార్టీల నాయకులను మేనేజ్ చేసుకుని రద్దు చేయించారని, ప్రస్తుతం బరుజుల పరిధిని పదిహేను ఫీట్లు కుదించి జివో తెచ్చారని వివరించి సంబంధిత ఫైల్లను అందించారు. ఈ సందర్భంగా జస్టీస్ చంద్ర కుమార్ మాట్లాడుతూ బురుజులకు సంబంధించిన పూర్వాపరాలు అన్ని పరిశీలించినట్లు, ఇది న్యాయబద్ధమైన పోరాటమని, ఇక్కడి ప్రజలకు అండగా తాను వుంటానని, భవిష్యత్తులో పరిరక్షణ సమితి పక్షాన హైకోర్టు స్థాయి న్యాయ పోరాటానికి సహకరిస్తామన్నారు.

## అకాల వర్షాలతో చెట్లు కులడం వల్ల సమయానికి స్పందించిన యువ నాయకుడు

**రాయికల్ పట్టణం ఆగస్ట్ 10 (రిపబ్లిక్ న్యూస్)**




జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ పట్టణంలోని చిన్నపాటి వర్షానికి 1%ర్% వార్డ్ లోని సివిల్ హాస్పిటల్ వెనకాల చిన్నపాటి గుడిసెలో నివాసం ఉంటున్న వారిపై చెట్టు విరిగి పడడం వల్ల సమయానికి హ దగ్గరలో ఉన్న యువనాయకుడు జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ మహమ్మద్ షకీర్ గారు స్పందించి శ్రీయుత కమిషనర్ గారి తెలియజేయగా మున్సిపల్ కమిషనర్ గారి ఆదేశాల మేరకు తక్షణమే స్పందించి చెట్టును తొలగిస్తున్న మన శానిటేషన్ సిబ్బందికి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు

# వరణుడి కరుణ కోసం "కప్పతల్లి" ఆట





**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 10 ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం లోని అంబారిపేట గ్రామంలో వర్షాలు కురవాలని గ్రామస్తులంతా కప్పతల్లి ఆట ఆడారు. గ్రామ దేవత పోచమ్మ కు, మహాలక్ష్మి, భూలక్ష్మి దేవతలకు, ఆంజనేయ స్వామికి జలాభిషేకం చేసి కప్ప(మండోదరి దేవత)ను పసుపు, కుంకుమ లతో పూజించి ఒక నూతన వస్త్రం లో పెట్టి, రోకలి(కర్ర) మధ్యలో కట్టి డప్పు చప్పులతో కప్పకు ఇంటింటికి నీళ్లు పోస్తూ జలాభిషేకంతో ఊరేగించారు. గ్రామంలోని యువకులు, మహిళలు, రైతులు,చిన్నపిల్లలతో సహా గ్రామస్తులంతా వానొస్తుంది.... వానొస్తుంది... అంటూ ఒకరిపై ఒకరు నీళ్ళు పోసుకుంటూ ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం వర్షాలు కురవాలని వరుణ దేవున్ని వేడుకుంటూ గ్రామ శివారులోని భీమన్న దేవుని గుట్ట వద్ద మొక్కులు చెల్లించి, వరద పాశం ( నైవేద్యం) సమర్పించి కప్పను వదిలారు. కాగా ఆదివారం సాయంత్రం భారీగా వర్షం కురడంతో, వరుణ దేవుడు కరుణించాడని గ్రామస్తులంతా ఆనందోత్సాహాల్లో మునిగి తేలడం విశేషం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలుక రాజు యాదవ్, జాడి రాజేశం, గ్రామ యాదవ సంఘం అధ్యక్షుడు అల్లంల రాయమల్లు, రైతులు అల్లే శ్రీను, ఎలుక శంకరయ్య, తనుగుల సత్యనారాయణ గౌడ్, ఎలుక అంజయ్య, బొమ్మగాని రమేష్ గౌడ్, ఎలుక నర్సయ్య, అల్లంల రాజయ్య, దూట భానయ్య, ఎలుక రామయ్య, బోరకుంట కనుకయ్య, కోమటిపెల్లి అఖిల్, వంగపెల్లి రాజేశం, బోరకుంట అశోక్, వంగపెల్లి సత్తయ్య, దూట తిరుపతి, అల్లంల సంజీవ్, జువ్వ లక్ష్మణ్, జెట్టి రాజయ్య లతోపాటు గ్రామ రైతులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ యువత అధ్యక్షుని జన్మదిన వేడుకలు: పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 11రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ మండలం బిఆర్ఎస్ పార్టీ యువత అధ్యక్షులు మచ్చేందర్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి,ఆధ్వర్యంలో నిర్వహించి, శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజాగౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు ముదిరాజ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ర్యాకల గోపాల్,కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, నాయకులు సాయ గౌడ్, శంకర్ నాయక్, దస్తగిరి, లక్ష్మణ్ నాయక్ తదితరులు ఉన్నారు.

## రైస్ మిల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి




**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 11రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మండల కేంద్రానికి చెందిన రాజు నూతనంగా ఏర్పాటు చేసిన రైస్ మిల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి లి వారితోపాటు మాజీ జడ్పీటీసీ ఆంజనేయులు సెట్, మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, వైస్ ఎంపీపీలు సాయి రెడ్డి, రమేష్, ఖేడ్ పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ర్యాకల గోపాల్, మాజీ సర్పంచ్ నవాబ్ పటేల్, మాజీ ఎంపీటీసీ దత్తు, నాయకులు సుభాష్, కోణం అంజయ్య, తదితరులు ఉన్నారు.

## గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్ కు సన్మానం



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 10 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల గణేశ నవదుర్గ మండలి నూతన అధ్యక్షుడిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సీనియర్ పాత్రికేయులు కటుకం గణేష్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శనివారం రోజున ఘనంగా సన్మానించారు. అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కటుకం గణేష్ అధ్యక్షులుగా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కటుకం గణేష్ మున్ముందు మరెన్నో ఉన్నత స్థాయి పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొంతం రాజం, పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత, వెంకటేశ్వర దేవాలయం చైర్మన్ యతిరాజం నరసయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు జింధం లక్ష్మీనారాయణ, పుప్పాల ప్రభాకర్, కటుకం దివాకర్, దశరథం, ఎంబేరి సత్యనారాయణ తదితరులు పాల్గోన్నారు.

## నవ వధువుకు మంగళసూత్రం, మట్టెలు అందజేసిన న్యాయవాది తోకల రమేష్




**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 10 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలోని కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన స్థానిక ప్రకాశం రోడ్ కు చెందిన పోగుల భూమయ్య, భాగ్య దంపతుల కనిష్ఠ పుత్రిక వేదాన్ని వివాహానికి ప్రముఖ న్యాయవాది తోకల రమేశ్, జ్యోత్స్న దంపతులు హాజరై నవ వధువుకు మంగళసూత్రం, మట్టెలు, వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాది తోకల రమేశ్ జ్యోత్స్న దంపతులను అభినందించారు.

## రాయికల్ పట్టణంలో దొంగల బీభత్సం



**రాయికల్ పట్టణం. ఆగస్టు 10( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ పట్టణంలోని సర్దార్ వల్లబాయ్ పటేల్ విగ్రహం శివారులో ఉన్న %GMR% ఎలక్ట్రికల్ షాప్ నందు దొంగలు బీబత్సం సృష్టించారు ఆదివారం ఉదయం సుమారు 3 గంటల ప్రాంతంలో షాప్ వెనకనుండి చొరబడి సుమారు 65 వేలు రూపాయిల విలువ గల డబ్బు దొంగిలించారు.ఈ విషయం తెలువగానే సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని పరిశీలించారు .బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. దొంగల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కాగా, గత 15 రోజుల క్రితం కూడా రాయికల్ పట్టణంలో మహేశ్వరి థియేటర్ దగ్గరలో దొంగలు బంగారం డబ్బు దొంగలించిన విషయం తెలిసిందే. ఈ ఘటన మరువక ముందే రాయికల్ పట్టణంలో తాళం వేసిన ఇల్లును లక్ష్యంగా చేసుకొని తాళం వేసిన ఇంట్లోకి చొరబడిన దొంగలు బంగారు వెండి ఆభరణాలను ఎత్తుకెళ్లారు. పట్టణంలో వరుస దొంగతనాలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పోలీసులు దొంగతనాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# మనూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు నూతన రోడ్లు వెయాలి

**సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ -రోడ్లతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు**

**ప్రభుత్వాలు మారినా ప్రజా సమస్యలు మారట్లేదు - ప్రజా సమస్యలు మార్చే శక్తి పాలకులకు ప్రభుత్వానికి లేదా?.**





**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 11రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూరు మండల లోని వివిధ గ్రామాల్లో సమస్యలపై ధజమెత్తిన సిపిఎం నాయకులు సమస్యలు పరిష్కరం చేయకుంటే ప్రభుత్వాన్ని మార్చేస్తాం అంటున్న ప్రజలు,సిపిఎం ఆధ్వర్యంలో గ్రామ బాట సందర్భంగా ఏల్గోయి అతిమేల ,ఎంజి ఒక్కరెణి ,గ్రామాల రోడ్ల పై సిపిఎం ఆధ్వర్యంలో నాట్లు వేస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఏరియా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న వాళ్ళ ఏజెండా మారడం లేదని అన్నారు పాలకులు ప్రజల కోసం సేవ చేయడానికి ఉన్నామంటూ ఓట్ల కోసం సీట్ల కోసం ప్రజలను నమ్మించి మోసం చేస్తున్న పాలకవర్గం నారాయణఖేడ్ నియోజకవర్గంలో పాలు మండలాల్లో గ్రామల నుండి మండలాలకు ప్రజలు వెళ్తున్న క్రమంలో రోడ్డు బాగాలేక చిన్నపాటి వర్షం పడితే నీళ్లు నిలబడి రోడ్డు పూర్తిగా పాడైపోయి బురద మాయం కావడం నీళ్లున్న దగ్గర గుంత ఉందో లేదో తెలియని పరిస్థితి ఉందన్నారు నీళ్లు ఉన్నాయని ప్రయాణికులు అలాగే వెళుతుంటే గుంతలు ఉండడంతో ప్రమాదాలకు గురవుతున్న పరిస్థితి ఉందన్నారు గ్రామస్థాయిలో ప్రజలు అనారోగ్యానికి గురైతే హాస్పిటల్ కి వెళ్ళాలి ఉంటె రోడ్లతో ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు ఎల్గోయ్, అతిమేల,ఎంజి ఒకరేని,రహదారి గాని గ్రామాలలో ప్రజలు ఉండే చౌరస్తా కూడలి వద్ద నీళ్లు నిలబడడంతో ప్రజలు రోడ్డు దాటలేకపోతున్నారు గ్రామాలలో ప్రజలతో మాట్లాడుతుంటే ఎన్నికలకు ప్రజాప్రతినిధులు పాలకులు మా దగ్గరికి వచ్చినప్పుడు ప్రతి వీధిలో రోడ్లు మోరి సమస్యలు పరిష్కరించిన వాళ్లకే మా ఓట్లు వేస్తామని ఆ విధంగా గ్రామ అభివృద్ధికి నోచుకుంటామని ప్రజలు తమరితో చెప్పుకొచ్చారని అన్నారు దీంతో ప్రభుత్వానికి వ్యతిరేకత వ్యక్తమవుతోంది చెప్పుకొచ్చారు ఇప్పటికైనా పాలకులు ఆలోచించి గ్రామాలలో నెలకొన్న స్థానిక సమస్యలపై దృష్టి పెట్టి సమస్యలు పరిష్కారం దిశగా అడుగులు వెయాలని ఆయన డిమాండ్ చేశారు లేనిచో ప్రజలను కూడగట్టి ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అరుణ్ కోటారి నర్సింలు గణపతి శ్రీను శ్రీకాంత్ రఘు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గాంధారి మండలంలో హై మాక్స్ లైట్ల ప్రారంభం

## ఇందిరమ్మ ఇల్లు పరిశీలన: ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రెడ్డి






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 11రిపబ్లిక్ న్యూస్** ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ గాంధారి మండలం గండివేట్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన హై మాక్స్ లైట్లను ప్రారంభించారు. అనంతరం అదే గ్రామంలో జానీ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరై నిర్మాణం జరుగుతున్న గృహాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జానీ కుటుంబ సభ్యులు మాకు ఇల్లు మంజూరు చేసి, మా కుటుంబ సొంత ఇంటి కలను నెరవేర్చిన ఎమ్మెల్యే మదన్ మోహన్ కి మరియు సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయి. బిల్లులు నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతున్నాయి. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయడం లక్ష్యం. ఇందుకోసం గ్రామ పంచాయతీ సెక్రటరీలతో మీటింగ్‌లు నిర్వహించి పనుల పురోగతిపై నివేదికలు తీసుకుంటున్నాను అన్నారు.
అలాగే %-% ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలతో పేద ప్రజల సొంత ఇంటి కల సాకారం అవుతుంది. మరిన్ని ఇళ్లు మంజూరు కావడానికి ప్రభుత్వంతో చర్చలు జరుపుతూ కృషి చేస్తాను అని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గాంధారి %ూవీజ% చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ లు, గాంధారి పట్టణ అధ్యక్షులు, మండల సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గండివేట్ గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరామర్శ



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 11రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గ సంజీవనరావుపేట్ గ్రామానికి చెందిన ఉప్పరి లక్ష్మణ్ సాగర్ ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్సపండి ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి, వారితోపాటు మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్,మాజీ ఎంపీటీసీ భూపాల్,టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజాగౌడ్, మండల పార్టీ యువత అధ్యక్షులు మచ్చేందర్ ముదిరాజ్, నాయకులు నాగారం అంజయ్య, వార్డు మెంబర్ సాయిలు, ఇస్మాయిల్, జావీద్, సాయిలు, సత్యం, గోపాల్ రెడ్డి, సాయిలు, తదితరులు ఉన్నారు.



## అన్నా,చెల్లెల అనుబంధానికి ప్రతి రూపం రక్షాబంధన్

**కర్నూలుప్రతినిధి ఆగస్టు 10 (రిపబ్లిక్ న్యూస్)**





అన్న చెల్లెల అనుబంధానికి ప్రతి రూపం రక్షా బంధన్ అని బీజేపీ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు గొందిపల్లె మాలతీ అన్నారు. ఆదివారం పత్తికొండ ఎమ్మెల్యే కేయి శ్యాం కుమార్, ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్ధసారథి వాల్మీకి, బిజెపి జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ పరమహంసలకు రాఖీలు కట్టారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సోదర సోదరీ మణుల మధ్య ఆప్యాయత అనురాగాలకు ప్రతీకగా రక్షా బంధన్ నిలుస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంలో మహిళల సంక్షేమం కోసం పెద్దపీట వేయడం జరిగిందని పేర్కొన్నారు. మహిళలకు ఆగస్టు 15 నుంచి ఉచిత ప్రయాణం కల్పించడం స్వాగతిస్తున్నామని హర్షం వ్యక్తం చేశారు.

## 12 తేదీ నాయి బ్రాహ్మణులు థాంక్యూ సీఎం సార్ ప్రోగ్రాముని జయప్రదం చేద్దాం

**పాలకవీటి విజయ కుమార్ ఉమ్మడి కర్నూలు జిల్లా నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్**



**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 10 (రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణులకు సెలూన్ షాపులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేయడం జరిగింది, ఈ సందర్భంగా కర్నూలు, పాణ్యం కోడుమూరు, డోన్, నంద్యాల, ఆళ్లగడ్డ, బనగానపల్లె, ఎమ్మిగనూర్,ఆదోని, ఆలూరు పత్తికొండ, ఆత్మకూరు, మంత్రాలయం, బనగానపల్లె నియోజవర్గాల నాయి బ్రాహ్మణ అధ్యక్షులు, మరియు సంఘం పెద్దలు అందరూ ఐక్యమతంగా మేళా తాళాలతో, ఘనంగా మన గౌరవనీయులైన సీఎం. నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి సెలూన్ షాపుల యందు పాలాభిషేకం చేసి, కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరడమైనది,

## 13న తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదానం

**కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.శ్రీహర్ష**

**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 10 (రిపబ్లిక్ న్యూస్)**



కర్నూలు ప్రగతి సమితి ఆధ్వర్యంలో ఈ నెల 13 తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.శ్రీహర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొండారెడ్డి బురుజు వద్ద బుధవారం ఉదయం 11 గంటలకు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, రక్తం ఇవ్వడానికి ఆసక్తి కలిగిన వారు సెల్: 7993991234 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు. రక్తదానం చేయడం వల్ల అటు సమాజానికి ఇటు శరీరానికి ప్రయోజనాలు లభిస్తాయని, కొందరికి రక్తదానం చేయడం వల్ల వీక్ అవుతాయనేది మానసిక అపోహ మాత్రమేనన్నారు. రక్తదానం చేయడం వల్ల శరీరానికి ఎటువంటి హాని ఉండదని, పైగా అతడికి చాలా ప్రయోజనాలు కలుగుతాయని పేర్కొన్నారు. దేశంలో సరైన సమయంలో బ్లడ్ అందక చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని, అందులో తలసేమియా వ్యాధిగ్రస్తుల అధికంగా ఉన్నారన్నారు. అలాంటి వారికి రక్తదానం చేస్తే ఒక నిండు ప్రాణం కాపాడినవారం అవుతామన్నారు.

## నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలి

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి**



**నంద్యాల క్రైం, ఆగస్టు 10, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో నేరనియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఆదివారం జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు.అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో "జంధ్యాల పండుగ"





**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 10 (రిపబ్లిక్ న్యూస్)** పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం కోరుట్ల ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని శనివారం "జంధ్యాల పండుగ"ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలీల ఆరాధ్య దైవం శ్రీ మార్కండేయునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద మంత్రోచ్చారణల మధ్య కొత్త జంధ్యాలను ధరించారు. ఒకరికొకరు రాఖీలు కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం పట్టణ పుర వీధుల గుండా శ్రీ శివ మార్కండేయ కోటి నవదుర్గ అమ్మవార్ల శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘ కార్యవర్గం, యువత కార్యవర్గం, పోపా కార్యవర్గం, వయోవృద్ధుల సంఘం, పద్మశాలి శాశ్వత సభ్యులు, కులబాంధవులు, భక్తులు, పద్మశాలి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ కబ్జాలు,దౌర్జన్యాలు కట్టడి చేయండి

## నగరంలో ప్రశాంతతను నెలకొల్పాలి -నగర మేయర్ మహమ్మద్ వసీం




**అనంతపురం కార్పొరేషన్, ఆగస్టు 10, (రిపబ్లిక్ న్యూస్):** నగరంలో రోజు రోజుకు పెరిగిపోతున్న భూ కబ్జాలు,దౌర్జన్యాలను కట్టడి చేసి నగరంలో ప్రశాంతతను నెలకొల్పాలని నగర మేయర్ మహమ్మద్ వసీం పోలీస్ అధికారులను కోరారు. తన క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ... నగరంలో ఇటీవల కాలంలో జరుగుతున్న ఘటనల వల్ల ప్రశాంత వాతావరణం దెబ్బ తింటోందన్నారు. నగర నడిబొడ్డున సాయి నగర్ లో ఒక మైనార్టీ కుటుంభం నిర్వహిస్తున్న దుకాణంపై దాడి చేసి దౌర్జన్యంగా తాళాలు వేస్తున్నా కనీసం పోలీసులు అక్కడికి వెళ్లకపోవడం ప్రజలలో ఆందోళన కనిపిస్తుందన్నారు.14 నెలల ముందు కొన్న ఆస్తి డబుల్ రిజిస్ట్రేషన్ ఎలా జరిగిందని బాధితులు ప్రశ్నిస్తున్నారని పోలీసులకు,జిల్లా అధికారులకు పిర్యాదు సైతం చేశారన్నారు.ఇదే విషయంపై డిఎస్పి కి పిర్యాదు చేసిన సాయంత్రమే దౌర్జన్యం చేశారు అంటే నగరంలో పోలీస్ వ్యవస్థ ఉందా అన్న అనుమానాలు ప్రజలలో వ్యక్తమవుతున్నాయన్నారు.సాయి నగర్ ఆస్తి వివాదంలో అధికారులు స్పందించి వాస్తవాలు నిగ్గుతేల్చాలని ఆయన సూచించారు. అదే విధంగా తపోవనం సమీపంలో కోట్లాది రూపాయల విలువ చేసే భూములలోకి దౌర్జన్యంగా వెళ్లి కంచలు తొలగించి ఆక్రమించే ప్రయత్నం చేశారని వీటి వెనుక టీడీపీ నేతలు ఉన్నారన్న ఆరోపణలు ఉన్నాయన్నారు.జిల్లా కేంద్రలోనే ఇలాంటి దౌర్జన్యాలు జరుగుతున్నా అధికారులు ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు.ఇప్పటికైనా పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి భూ కబ్జాలు,దౌర్జన్యాలకు పాల్పడుతున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. అనంతపురం నగరంలో గతంలో ఎన్నడూ లేని విధంగా జరుగుతున్న భూకబ్జాలపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించి అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలని మేయర్ మహమ్మద్ వసీం డిమాండ్ చేశారు.

## మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ గోదాంలో భారీ అగ్ని ప్రమాదం







**మెట్టుపల్లి: ఆగస్టు 10, (రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణం లోని మార్కెట్ యార్డ్ బీట్ ఐదవ నెంబర్ గోదాం లో అగ్నిప్రమాదం ఆదివారం జరిగింది అగ్ని ప్రమాదం సంభవించడంతో స్థానికులు గోదాం ఇంచార్జ్ బూరం సురేష్ కు సమాచారం అందించారు వెంటనే పోలీసులకు ఫైర్ స్టేషన్లకు సమాచారం అందించడంతో దీంతో మూడు ఫైర్ ఇంజన్లు మంటలను ఆర్పే ప్రయత్నం చేశాయి ఐదవ నెంబర్ గోదాం లో వాడకానికి పనికిరాని సుమారు తొమ్మిది లక్షల గన్ని సంచులు ఉన్నాయని గోదాం ఇంచార్జ్ సురేష్ తెలిపారు. సంఘటన స్థలానికి మెట్ పల్లి డి ఎస్ పి సిఐ ఎస్ఐ వచ్చి పరిస్థితి సమీక్షించారు అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియ రాలేదు ఈ ఘటనలో భారీ నష్టం జరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు సంఘటన స్థలానికి ఎస్పి, డి ఎస్ పి,సిఐ, ఎస్ఐ వచ్చి పరిస్థితి సమీక్షించారు అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియ రాలేదు షార్ట్ సర్క్యూట్ అనుకుందాం గోదాంకు కరెంటు సప్లై లేదు గోదం వద్ద అనేక పగిలిన బీరు విస్కీ బాటలు ఉండడం గోధుమ యొక్క కిటికి పగిలిపోయి ఉండడం తో తాగుబోతుల పనేమొ నని స్థానికులు భావిస్తున్నారు ప్రమాదానికి గల కారణాలు తెలియ రాలేదు నష్టం భారీగా ఉండవచ్చును అని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజల భద్రత,రక్షణ, నేరాలు అరికట్టేందుకు

## జిల్లా వ్యాప్తంగా కార్డన్ & సర్చ్ నిర్వహణ

**68 మోటార్ సైకిళ్ళు 37 క్వాటర్ బాటిల్, 05 లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకొని,సుమారు 180 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం**

**అనుమానాస్పద వ్యక్తుల ఇళ్ళలో సోదాలు, ప్రజల భద్రతకు బారోసా కల్పించేందుకు కార్డెన్ %&% సెర్చ్ ఆపరేషన్**





**నంద్యాల క్రైం, ఆగస్టు 10, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రతకు బారోసా కల్పించేందుకు, ప్రతి ప్రాంతంలో పోలీసులు ప్రజల మధ్య ఫ్రెండ్లీ పోలీసింగ్ పెంపొందించడం,నేరాల నియంత్రణలో భాగంగా ఆదివారం తెల్లవారుజామున నంద్యాల జిల్లా వ్యాప్తంగా 08 పోలీసు స్టేషన్ ల పరిధిలలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది.

**కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ వివరాలు**

నంద్యాల సబ్ డివిజన్లో పాణ్యం పోలీస్ స్టేషన్ పరిధిలో సుగాలిమెట్ట గ్రామం, నాటుసారా తయారు చేసే కొండ ప్రాంతాలలో నందు ఇన్స్పెక్టర్, సిబ్బంది ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా 180 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేయడం జరిగింది. ఆళ్లగడ్డ సబ్ డివిజన్శిరివెళ్ల సర్కిల్ రుద్రవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని మందలూరు గ్రామం నందు ఇన్స్పెక్టర్, వారి సిబ్బంది సహాయంతో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 11 మోటర్ సైకిల్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. డోన్ సబ్ డివిజన్ నందు జలదుర్గం, ఎన్. రాచర్ల ,బనగానపల్లి, డోన్ టౌన్ పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఆయా అధికారుల ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 13 మోటార్ సైకిళ్లను, 25 క్వాటర్ బాటిల్లు,05 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఆత్మకూరు సబ్ డివిజన్లి పరిధిలోని వెలుగోడు పోలీస్ స్టేషన్ పరిధిలోని బోయిరేవుల గ్రామం నందు, బ్రాహ్మణకోట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పగిద్యాల గ్రామం నందు ఆయా పోలీస్ స్టేషన్ ల అధికారుల ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 24 మోటర్ సైకిల్లు 12 క్వాటర్ బాటిల్ స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ లలో రౌడీ షీటర్లు, అనుమానితులు, నేర చరిత్ర గల వారి ఇల్లులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన పోలీసులు. అనుమానితుల వేలిముద్రలను మొబైల్ సిస్టం చెక్ డివైస్ ద్వారా పరిశీలించడం జరిగింది.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. అనంతరం రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించి సైబర్ నేరాలు, పోక్సో చట్టం, చైల్డ్ మ్యారేజెస్, మాదకద్రవ్యాలు వాటి వల్ల కలిగే నష్టాలు, రోడ్డు భద్రత, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, శక్తి యాప్ వల్ల ప్రయోజనాలు టోల్ ఫ్రీ నంబర్ లపై ప్రజలకు అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి, అనుమానితుల గురించి, ప్రజలు 112 కాల్ చేసి పోలీస్ శాఖకు సమాచారం అందించాలని,ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే పోలీసుల సహాయాన్ని పొందవచ్చని సూచించారు.

## కంచికచర్ల మండలం పెండ్యాల, గండేపల్లి గ్రామాలలో బాబు షూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమం



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు 10 (రిపబ్లిక్ న్యూస్)** వైఎస్ఆర్ సీపీ అధినేత జగన్మోహనరెడ్డి, నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, %మీాజ% మొండితోక అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు బాబు షూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా కంచికచర్ల మండలం లోని పెండ్యాల, గండేపల్లి గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షులు బండి మల్లికార్జునరావు ఆధ్వర్యంలో రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టోని గుర్తుకు తెస్తూ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ హామీలతో సహా వందకు పైగా హామీలను ప్రకటించారని, అయితే అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఒక్క పథకం కూడా సరిగ్గా అమలు కాలేదని ప్రజలకు వెన్నుపోటు పొడిచిన బాబును మనమందరంప్రశ్నించి ప్రజలకి తెలియజేయాలని దిశా నిర్దేశం చేశారు. పెండ్యాల గ్రామ అధ్యక్షుని గా షేక్ అబ్దుల్ కరీం గారిని, గండేపల్లి గ్రామ అధ్యక్షునిగా బెల్లంకొండ వెంకటసుబ్బారావుని,ఆ గ్రామల పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
ఈ కార్యక్రమంలో మార్తా శ్రీను, ఎంపీపీ మలక్ బషీర్, వేల్పుల రమేష్, రాయల నరసింహారావు, మంగళపూడి కోటేశ్వరరావు, మంగళపూడి సన్నీ చాన్ బహుదూర్, బడే హాజరత్, గాలిదిన్నె నరసింహా రావు, ఏడుకొండలు, కరీం, ఫయీామ్ బాషా, లాల్, మట్టా శ్రీనివాసరెడ్డి, గడిపూడి సత్య నారాయణ, బొక్క రవి, పిల్లి భాగ్యలక్ష్మి, కూసు రాము, తలమల కిషోర్, బొక్క సుధాకర్ పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com